ప్రజాశక్తి

బుధవారం 11 జనవరి 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

నిత్యావసర అవస్థలు



- రేషన్ జాబితాలో చోటులేని పప్పులు, బెల్లాలు, నూనెలు
- బహిరంగ మార్కెట్‌లో భారీగా పెరుగుతున్న ధరలు
- పౌరసరఫరాల శాఖ నిఘా వైఫల్యం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

పేదలు, సామాన్యులు అత్యధిక మంది ఆధారపడే ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) అంతకంతకూ బలహీనపడిపోతోంది. ఫలితంగా కూలీలు, కార్మిక జనం బహిరంగ మార్కెట్‌లో తమకు కావాల్సిన నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కూలి డబ్బులన్నింటినీ నిత్యావసరాలకే వెచ్చించాల్సి వస్తోంది. వంట నూనెలు, కందిపప్పు, మినపపప్పు, చింతపండు, ఉప్పులు, టీ పౌడర్‌ల ధరలు భారీగా పెరిగిపోయాయి. వీటిని కొనలేక సాధారణ జనం అవస్థలకు గురౌతున్నారు. మార్కెట్‌లో వీటిని అదుపు చేసే నిఘా యంత్రాంగం నిద్రపోతోంది. విశాఖ నగరంలో ఇది బాహాటంగా వెల్లడవుతోంది. కేవలం కల్తీ సరుకులపై అప్పుడప్పుడూ దాడులు చేయడం మినహాయిస్తే ధరల బాదుడు వినియోగ దారులపై ఎలా ఉంటోందన్న క్షేత్రస్థాయి పరిశీలన ఉండడం లేదు. సంక్రాంతి పండగ సమీపిస్తుండడంతో వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట వేసే నాథుడే లేడన్న అభిప్రాయం సాధారణ జనం నుంచి వ్యక్తమవుతోంది. గతంతో పోల్చితే అన్ని రకాల ధరలూ నాలుగు రెట్లు పెరిగాయనడం అతిశయోక్తి కాదు.

అత్యధిక సంఖ్యలో పేదలే..

విశాఖలో ఇప్పటికే ఇంటి పన్ను, చెత్త పన్ను, మరుగుదొడ్ల పన్ను, రిజిస్ట్రేషన్ల బాదుడు అమలవుతోంది. త్వరలో ఖాళీ స్థలాలకూ పన్నులు వేయనున్నారు. విద్యుత్ ఛార్జీలు నిరంతరం పెరుగుతూ సామాన్య, మధ్య తరగతి ప్రజానీకాన్ని ఆర్థికంగా అవస్థలకు గురిచేస్తున్నాయి. విశాఖలో 5.20 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో సుమారు 2 లక్షల కుటుంబాలకుపైగా రేషన్ సరుకులపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం రేషన్ ద్వారా బియ్యం మాత్రమే అత్యధికంగా పంపిణీ జరుగుతోంది. ఈ బియ్యం కూడా తినగలిగే పరిస్థితి లేదన్నది స్పష్టమవుతోంది. కందిపప్పు, పంచదారను పండగ నెలలో ఇస్తున్నామంటూ సివిల్ సప్లయిస్ అధికారులు చెబుతున్నప్పటికీ నగరంలో చాలా డిపోల్లో కేవలం బియ్యం మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని జనం వాపోతున్నారు..

ధరల బాదుడు ఇలా..

ధరల పెరుగుదల చూస్తే.. గతంలో రూ.90 ఉండే వంటనూనె ప్యాకెట్ ధర నేడు రూ.186కు ఎగబాకింది. కందిపప్పు కిలో రూ.70 నుంచి రూ.140 వరకూ పాకింది. మినపపప్పు రూ.65 నుంచి రూ.145కు, చింతపండు మిగతా 2లో..

సైబర్ వలలో మహిళ

రూ.5.40 లక్షలు చోరీ చేసిన నిందితులు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పంథాతో ముందుకెళ్తూ పోలీసులకు సవాలు విసురుతున్నారు. తాజాగా నగరవాసిని పార్ట్ టైం జాబ్స్ పేరిట బుట్టలో వేసి రూ.5.40 లక్షలను కొట్టేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.భవానీ ప్రసాద్ మీడియాకు మంగళవారం వెల్లడించారు. విశాలాక్షినగర్‌కి చెందిన మహిళకు 7066147726 వాట్సాప్ నెంబర్ నుంచి బజాజ్ ఫీన్సర్వ్ రిసెప్షనిస్ట్ పేరిట 'పార్ట్ టైం జాబ్ చేసుకుని డబ్బు సంపాదించుకోండి' అని మెసేజ్ వచ్చింది. సదరు మహిళ ఆ మెసేజ్ చూసి మొదట వద్దని చెప్పింది. అవతల వ్యక్తి నమ్మించటం కోసం రూ.100ను అకౌంట్‌లో జమ చేయడంతో సమాచారం నిజం అనుకొని వారితో చాటింగ్ మొదటి పెట్టింది. సైబర్ నేరగాళ్లు వివిధ టాస్కుల పేరుతో రూ.5.40 లక్షలను కొల్లగొట్టారు. బాధితురాలు మోసపోయిన విషయాన్ని గ్రహించి సైబర్ పోలీసులను ఆశ్రయించింది. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రయాణికుల అదనపు రద్దీని దృష్టిలో పెట్టుకుని రైల్వే శాఖ నాందేడ్ - బెర్హంపూర్, కటక్-సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లను పొడిగించాలని నిర్ణయించింది. 07431 నాందేడ్-బెర్హంపూర్ ప్రత్యేక రైలు ఈ నెల 21, 28 తేదీలలో మధ్యాహ్నం 15.25 గంటలకు నాందేడ్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 09.25 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 09.27 గంటలకు బయలుదేరి 14.30 గంటలకు బెర్హంపూర్ చేరుకుంటుంది. 07432 బెర్హంపూర్ - నాందేడ్ స్పెషల్ బెర్హంపూర్ నుంచి జనవరి 22, 29 తేదీలలో సాయంత్రం 16.30 గంటలకు బయలుదేరి రాత్రి 21.35 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 21.37 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 15.45 గంటలకు నాందేడ్ మిగతా 2లో..

విద్యాలయాల్లో సంక్రాంతి సందడి

వార్త 8లో...

'ఉక్కు' పరిరక్షణకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం

వార్త 8లో..

త్వరలో అందుబాటులోకి 'సీ-హారియర్స్'

వార్త 2లో..

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాసరావు, పక్కన కార్పొరేటర్ స్టాలిన్, ప్రజా సంఘాల నాయకులు

ప్రత్యేక హోదా కోసం సమరయాత్ర

- సెమీ ఇండస్ట్రీలన్నీ గుజరాత్‌కు తరలింపు
- బిజెపి విష కౌగిలి నుంచి పవన్ బయటకురావాలి
- మీడియా సమావేశంలో చలసాని శ్రీనివాసరావు

వార్త మెయిన్‌లో..

చీకటి జిఒపై భగ్గు

సిఐటియు ఆధ్వర్యాన విశాఖలో భారీ నిరసన ప్రదర్శన, జిఒ 1 ప్రతుల దగ్ధం

విశాఖ నగరంలో నిరసన ప్రదర్శన చేపట్టిన సిఐటియు నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం తెచ్చిన జిఒ నెంబర్ 1ని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. జిఒ 1 రద్దు కోసం సిఐటియు జిల్లా కార్యాలయం నుంచి జగదాంబ జంక్షన్, లేపాక్షి సెంటర్ మీదుగా జగదాంబ బస్‌స్టాప్ వరకు పెద్దఎత్తున మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం జిఒ నెంబరు 1 కాపీలను దగ్ధం చేశారు. జిఒ 1ని రద్దు చేయాలని, నిర్బంధాన్ని ఆపాలని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, జిఒ 1ని ధిక్కరించి ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని పెద్దపెట్టున నినదించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, కార్యదర్శులు బి.జగన్, పి.మణి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు, కార్మికులు వారి హక్కుల కోసం పెద్దఎత్తున రోడ్డుపైకి వచ్చి ఉద్యమిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో పాదయాత్రలు, ధర్నాలు, సమ్మెలు, ఇండోర్ సమావేశాలు, బహిరంగ సభలు, ముట్టడిలు, మిగతా 2లో..

ఎక్కడికక్కడ నిరసనలు

వార్తలు లోపలి పేజీల్లో..

మొదటి పేజీ తరువాయి..

నిత్యావసర అవస్థలు

రూ.124 నుంచి రూ.350 వరకూ వెళ్లిపోయింది. సామాన్యులెవరైనా ఈ ధరలను మార్కెట్‌లో అందుకునే స్థితి ఉందా ? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కూలి డబ్బులను నిత్యావసర సరుకులకే జనం వెచ్చిస్తున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించాల్సిన పై సరుకులన్నిటికీ గత ప్రభుత్వం ఎగనామం పెట్టగా, వైసిపి హయాంలో మరింత దిగజార్చారు. ఒక నెలకు ఒక కుటుంబానికి అవసరమైన సరుకులన్నీ రేషన్ డిపోల ద్వారా అందితేనే ప్రజా సంక్షేమం. ఆ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

చీకటి జిఒపై భగ్గు

రోడ్ షోలు చేయకూడదని ఈ జిఒలో పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే జగన్మోహన్‌రెడ్డి రోడ్‌షోలు చేసి అధికారంలోకి వచ్చారన్న సంగతి మరిచిపోవడం సిగ్గుచేటన్నారు. చెత్త పన్ను, మురుగునీటి పన్ను, ఆస్తి పన్ను, కుళాయిలకు మీటర్లు, విద్యుత్ ఛార్జీలు, ఇతర నిత్యావసర ధరలను భారీగా పెంచి ప్రజలపైన భారాలు వేయడం, కార్మికులకు కనీస వేతనాలు పెంచకపోవడం, ఉద్యోగులను తొలగించడం, కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోవడం, కార్మిక హక్కులను కాలరాయడం వంటి చర్యలకు పూనుకోవడంతో ఆందోళనలు రాష్ట్రంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయన్నారు. పోరాటాలు చేయకుండా నిర్బంధాన్ని ప్రయోగించేందుకే ఈ జిఒను తెచ్చారన్నారు. ఇది ముమ్మాటికీ ప్రతిపక్ష పార్టీల గొంతును నొక్కడమేనన్నారు. ఉద్యమాలపై ఉక్కుపాదం మోపితే అధికారాన్ని కోల్పోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు కెవిపి.చంద్రమౌళి, పి.వెంకటరావు, టి.నూకరాజు, జి.పోలేశ్వరరావు, జి.అప్పలరాజు, ఎం.సూరీడు, వై.రాజు, కె.స్వతంత్ర కుమార్, శ్రీరాములు, ఇ.ఆదినారాయణ, అప్పారావు పాల్గొన్నారు.

అక్రమ నిర్బంధం అపాలి

సీతమ్మధార, కెఆర్‌ఎం.కాలనీ, పిఠాపురం కాలనీ, శివాజీపాలెం, పీతలవానిపాలెం ప్రాంతాల్లో మున్సిపల్, ముఠా, తోపుడు బండ్లు కార్మికులు వారి పని ప్రదేశాల వద్ద జిఒ 1 కాపీలను దగ్ధం చేశారు. సిఐటియు నాయకులు వి.కృష్ణారావు మాట్లాడారు. ప్రభుత్వ అక్రమ నిర్బంధం ఆపాలన్నారు. సోమవారం జరిగిన చలో కలెక్టరేట్‌లో భాగంగా మున్సిపల్ కార్మికులను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో కె.కుమారి, అనపర్తి అప్పారావు, ఎన్.రమణ పాల్గొన్నారు.

ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగింపు

చేరుకుంటుంది.07165 సికింద్రాబాద్-కటక్ ప్రత్యేక రైలు జనవరి 20, 27 తేదీల్లో రాత్రి 20.30 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 09.05 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 09.07 గంటలకు బయలుదేరి సాయంత్రం 17.45కు కటక్ చేరుకుంటుంది. 07166 కటక్-సికింద్రాబాద్ ప్రత్యేక రైలు జనవరి 21, 28 తేదీలలో రాత్రి 22.30 గంటలకు కటక్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 07.35 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 07.37కి బయలుదేరి రాత్రి 20.30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

స్విమ్మింగ్ పూల్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నౌసేనా బాగ్‌లోని సెయిలర్స్ రెసిడెన్షియల్ కాలనీలో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్‌ను ఈస్టర్న్ నేవల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్‌గుప్తా మంగళవారం ప్రారంభించారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇఒ పోస్టులను భర్తీ చేయాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దేవాలయాల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిన్న చూపు ఉందని, అందువల్లే ఖాళీగా ఉన్న ఇఒ పోస్టులను భర్తీ చేయడం లేదని టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో దేవాదాయ శాఖ పరిధిలోని సుమారు 200 ఆలయాలకు కేవలం 29 మంది మాత్రమే ఇఒలు ఉన్నారని తెలిపారు. మిగిలిన ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

పౌష్టికాహారం అందించాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు అందించే పౌష్టికాహారంలో ఎటువంటి లోటుపాట్లూ ఉండరాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు అన్నారు. మంగళవారం ఉదయం ఆయన నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా చిన వాల్తేరులోగల కెడిపిఎమ్ హైస్కూల్‌ను సందర్శించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - మాధవధార : 1981-82 పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక మాధవధారలో మధురానుభూతిని పంచింది. కైలాసపురం డిఎల్‌బి స్కూలులో పదో తరగతి చదువుకున్న నాటి విద్యార్థులు ఆర్.బాబూరావు, ఎం.ఆదినారాయణ, ఎంవైఎన్.కుమార్, ఒవిఎల్ఎన్ఎస్.కుమార్ తదితరులు పాల్గొని అప్పటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

అల్లూరి జిల్లా డిసిబిగా రామకృష్ణంరాజు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

అనకాపల్లి జిల్లాలోని గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (ఆర్ఇసిఎస్) మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణంరాజును ప్రభుత్వం బదిలీచేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లాకు జిల్లా సహకార శాఖాధికారి (డిసిఒ)గా ఆయన్ను నియమించింది. ఆర్ఇసిఎస్ ఎమ్‌డిగా పనిచేసిన కాలంలో ఆయన అనేక ఆరోపణలు ఎదుర్కొన్నారు. విద్యుత్ నియంత్రణ మండలి అనుమతిలేకుండా గత జులై, ఆగస్టు నెలల్లో రూ.17 కోట్ల విద్యుత్ బిల్లుల సొమ్మును వేరే ఖాతాలకు జమచేయడంపై ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ నాగార్జున రెడ్డి ఆయనపై సుమోటోగా కేసు నమోదు చేశారు. చేసిన తప్పును అంగీకరించి, తీసుకున్న జీతాన్ని తిరిగి సంస్థ ఖాతాకు జమ చేశారు. ఆర్ఇసిఎస్‌కు అనుబంధంగా వున్న పాలిటెక్నిక్ కాలేజీ నిధులు దుర్వినియోగంపై కొందరు సహకార శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరుగుతున్నప్పుడు కూడా వివాదం తలెత్తింది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని రామకృష్ణంరాజును అల్లూరి జిల్లాకు బదిలీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

త్వరలో అందుబాటులోకి 'సీ-హారియర్స్'

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : విశాఖ పర్యాటక రంగంలో ప్రత్యేక సోయగంగా చెప్పుకునే సీ-హారియర్స్ యుద్ధ విమానం త్వరలో పర్యాటకులను కనువిందు చేయనుందని రాజ్యసభ సభ్యులు, వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విరాట్ ఈ రెండూ ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్స్ నుంచి ప్రయోగించే జెట్ ఫైటర్‌ను విఎంఆర్‌డిఎ నిర్మించిన మ్యూజియంలో త్వరలో ప్రదర్శనకు ఉంచనున్నారని పేర్కొన్నారు. ఈ విమానం గాలిలో ఎగురుతున్న అనుభూతిని కలిగించేందుకు మ్యూజియం సీలింగ్‌కు వేలాడేలా (ఫ్లోటింగ్) ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చొరవతో ఈ ఏర్పాట్లు చేయబడ్డాయని విజయసాయిరెడ్డి వెల్లడించారు.

టాటా మోటార్స్ ఏస్ డెలివరీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ అత్యంత అధునాతన, చిన్నతరహా వాణిజ్య వాహనాల్లో సరికొత్త ఎఐ ఇవి ఇంట్రా-సిటీ కార్గో ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో గణనీయ ముందడుగు వేసింది. ఇ-కామర్స్, ఎఫ్ఎంసిజి, కొరియర్ కంపెనీలు, లాజిస్టిక్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన అమెజాన్, డెలివరీ, డిహెచ్ఎల్, ఫెడ్ ఎక్స్, ఫ్లిప్‌కార్ట్, జాన్సన్ అండ్ జాన్సన్ కన్స్యూమర్ హెల్త్, మూవింగ్, సేఫెక్స్ ప్రెస్, ట్రెంట్ లిమిటెడ్‌లకు ఏస్ ఇవిల మొదటి ఫ్లీట్‌ను టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీశ్ వాఘ్ విశాఖ నగరంలో ప్రారంభించారు. టాటా మోటార్స్ కార్యాలయం వద్ద తలపెట్టిన ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HON`BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT : NARSIPATNAM
O.S.NO.157/2022

Between :
1) Kalla Nooka Raju ...Plaintiff

And
Mutyala Appala Narsa ...Defendent

To,
Defendant : Mutyala Appala Narsa, W/o (late) Rambabu, Komati, G.T.W.A. High School, Ramannapalem, Sarugudu (po), Koyyuru (M)

SUMMONS

యిందలి వాది పై దావా O.S.No.157/2022 పరిహారం నిమిత్తం కోర్టు వారు ఆదేశమునుసారము మీకు ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా మీకు సమన్లు పంపడమైనది. సదరు విషయంలో మీకు ఏట్టి అక్షేపణలు యున్నను **తే.19-1-2023దిన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి యెదుట స్వయముగా కాని అడ్వకేటు ద్వారా కాని హాజరు తమకు గల అక్షేపణలు తెలియపర్చవలెను. లేనిచో సదరు విషయమై మీ వరోక్షమున విచారించి తీర్మానము చేయుదురు అని ఈ నోటీసు మూలంగా తెలియపర్చడమైనది.

రుత్తల అప్పారావు
అడ్వకేట్
నర్సీపట్నం
NARSIPATNAM
Dt. 10-01-2023
సెల్ : 9849830515

BEFORE THE HONOURABLE COURT OF THE 7th ADDL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A 352 / 2022

Between:
Sri Padavala ThirumalaRao,
S/o. Ramarao (Late) ... Petitioner & Plaintiff
And:
Sri Lankalapalli Anand Kumar
S/o. Apparao ..Respondent & Defendant

NOTICE TO DEFENDANT:
Sri LANKALAPALLI ANAND KUMAR, S/o. Apparao, Hindu, aged 35years (PAN AECPL6819E) Aadhar 5976 2053 7881, D.No.1-56-8, 8/1, Sector : Plot No 7 MIG of MVP Colony layout Visakhapatnam (Office Address)

The above suit was filed for eviction of the defendant from the suit schedule property mentioned hereunder by the plaintiff. The Honourable court has ordered to issue notice In the above suit and interlocutory application to the above named respondent & defendant to serve summons/notice by way of publication and direct of publish the same by way of substitute service of court notice.

Please take notice that in both suit and Inter locutory proceedings, stands posted to **30-01-2023** before the above named Honourable court by **10.30 am** either in person or through your counsel for appearance. If you fail to attend the court on the said date & time the same will be decided exparte

SCHEDULE PROPERTY

All the site measuring 289 square yards with ground floor with plinth area of 2,100 square feet ground floor bearing D.No 1-56-8 and 1st Floor 2,100 square feet bearing D.No 1-56-8/1 situated at Plot No.7, MIG of Muvvalavani palem Layout, Sector -1, Venkojipalem Villege, Visakhapatnam

BOUNDARIES EAST: 60 Feet Road: SOUTH : Plot No. 8
WEST : Plot No. 18 NORTH : Plot No.6

Smt. BHIMANADHAM PADMAJA
ADVOCATE
43-10-34. III floor GVK Towers: Dwarakanagar , VISAKHAPATNAM

VISAKHAPATNAM
Date : 10-01-2023

మహారాజశ్రీ విశాఖపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 317/2019 in O.S. 63/2017

Between :
శ్రీ బాలి సత్యనారాయణ ...డిక్రీ హోల్డర్
And
శ్రీమతి భళ్లంకి లక్ష్మి ...జడ్జిమెంట్ డెటార్

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని తేదీ. **10-02-2023**న వేలం వేయుటకు మహారాజ శ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీచేయున్నారు. కావున వేలం తేది. **10-02-2023**న ఉ॥ గం॥ **10.30**ని॥ల నుండి సా॥ గం॥ **5.00** మధ్యసమయంలో వేలంవేయుదురు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తిగల వారు పై తేదిన, పై తెలిపిన శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు ఆస్తి వివరము

విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి, రేసపువానిపాలెం, సీతంపేట, సర్వే నెం. 34/4A, పట్టా నెం. 240రు లో గల 82 చ॥గ॥ల స్థలము మరియు అందలి డోర్ నెం. 50-73-3/1 గల ఆర్.సి.సి. బిల్డింగ్ నందు గల గ్రౌండ్, 1వ మరియు 2వ ఫ్లోర్లు బిల్డింగ్‌కు మున్సిపల్ పన్నులు చెల్లిస్తూ, కరెంటుతో గల బిల్డింగ్‌కు హద్దులు: **తూర్పు:** ఇతరుల ఆస్తి, **దక్షిణం:** బల్లంకి వరలక్ష్మి గారి ఆస్తి, **పడమర:** సిమ్మెంట్ రోడ్డు, **ఉత్తరం:** అప్పలరాజు గారి ఆర్.సి.సి. ఇల్లు.
(ప్రస్తుతం పై ఆస్తిలో 1వ మరియు 2వ అంతస్తులు ఇల్లు మాత్రమే వేలం వేయబడును)

DHR Value : Rs. 30,00,000/-
Amin Value : Rs. 60,00,000/-
JDR Value : Not Furnished
(By Order of the Hon'ble Court)

BEVARA SATYANARAYANA, Advocate
#48-5-52, Sri Nagar, Visakhapatnam
Cell: 94405 27406

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
S.O.P. 48/2022

Between :
1) Smt. Medapareddy (Nekkala) Sai Bhavya
2) Nekkala Sri Sai Asthika Thvishi, being minor Rep. by mother and natural guardian Medapareddy (Nekkala) Sai Bhavya
3)Smt. Nekkala Usha Rani ... Petitioners

And:
None ... Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలంగా సర్వమయిన వార్లకు తెలియజేయునది ఏమనగా 1వ Petitionerకు భర్తగారున, 2వ Petitionerకు తండ్రి గారును, 3వ Petitionerకు కుమారుడు అయిన Nekkala Ravi Kumar గారు తేదీ 03-10-2022న లండన్ United Kingdomలో చనిపోయిరి. వారికి జరపవలసిన అన్ని కార్యక్రమములు విశాఖపట్నంలో జరిపించిరి. వారికి ICICI Bankలో Savings Account మూలంగా రూ. 26,24,924-16/- F.D.R. మూలంగా రూ. 5,13,107/- Mutual funds with various companies మూలంగా రూ.14,10,476-25/- రావలసియున్నది. వారికి Nekkala Ravi Kumar గారికి Petitioners ముఖ్యవారసులనన్ని వార్లకే సక్సెషన్ సర్టిఫికెట్ దయచేయుంచమని పై పిటిషన్ దాఖలు చేయగా **తేదీ:13-02-2023** వాయిదా అయిఉన్నది. యిందుకు ఎవరికైనా ఆక్షేపణలు వున్నయెడల పై కోర్టులో **ఉదయం 10-30 గంటలకు** హాజరయి వారలు తాలూకా ఆక్షేపణలు తెలియపరచు కోవలెనని ఇందుమూలంగా తెలియపర్చడమయినది.

S. ARUN DEV & K. RAJA GOPALA RAO, Advocates
Visakhapatnam, Cell: 98485 66903.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
I.A.325/22 in O.S. 96/2020

Between:
Angati Ramu . . . Petitioner/Plaintiff
And:
Ch.V.V.N.Murthy (Died) and 2 others . . . Respondents
To:
R-2: Smt. Chinni Sanjana, W/o Late Ch V.V.N.Murthy, Hindu, Aged about 32 years, R/o.D.No.8-64, Anandapuram Village & Mandal, Visakhapatnam District.
R-3: Chy. Chinni Hemanth S/o Late Ch.V.V.N.Murthy, Hindu, Aged about 8 years, Minor reptd his mother Natural Guardian Smt. Chinni Sanjana (R2)Rest do

NOTICE

The plaintiff filed the suit against respondent (Ch.V.V.N.Murthy) and during pendency of suit the sole respondent died as such the plaintiff filed petition to appoint the R2 as guardian on behalf of R3 as he is minor and the matter is posted to 24-02-2023 for your appearance hence please take notice and appear before the Hon'ble Principal Junior Civil Judge's Court, Bheemuni patnam at 10.30 a.m, if you fail to appear either in person or through advocate the matter will be decided by the Hon'ble court. By order of the Hon'ble Court on **04-01-2023.**

SRI N.RAVI KUMAR
Advocate, Bheemunipatnam.
Date: 10-01-23 Cell : 9963817557

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
I.A.326/22 in O.S. 96/2020

Between:
Angati Ramu . . . Petitioner/Plaintiff
And:
Ch.V.V.N.Murthy (Died) and 2 others . . . Respondents
To:
R-2: Smt. Chinni Sanjana, W/o Late Ch V.V.N.Murthy, Hindu, Aged about 32 years, R/o.D.No.8-64, Anandapuram Village & Mandal, Visakhapatnam District.
R-3: Chy. Chinni Hemanth S/o Late Ch.V.V.N.Murthy, Hindu, Aged about 8 years, Minor reptd his mother Natural Guardian Smt. Chinni Sanjana (R2)Rest do

NOTICE

The plaintiff filed the suit against respondent (Ch.V.V.N.Murthy) and during pendency of suit the sole respondent died as such the plaintiff filed petition to add R2, R3 as they are L.Rs of deceased R1 and the matter is posted to 24-02-2023 for your appearance hence please take notice and appear before the Hon'ble Principal Junior Civil Judge's Court, Bheemunipatnam at 10.30 a.m, if you fail to appear either in person or through advocate the matter will be decided by the Hon'ble court. By order of the Hon'ble Court on **04-01-2023.**

SRI N.RAVI KUMAR
Advocate, Bheemunipatnam.
Date: 10-01-23 Cell : 9963817557

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
I.A.329/22 in O.S. 96/2020

Between:
Angati Ramu . . . Petitioner/Plaintiff
And:
Ch.V.V.N.Murthy (Died) and 2 others . . . Respondents
To:
R-2: Smt. Chinni Sanjana, W/o Late Ch V.V.N.Murthy, Hindu, Aged about 32 years, R/o.D.No.8-64, Anandapuram Village & Mandal, Visakhapatnam District.
R-3: Chy. Chinni Hemanth S/o Late Ch.V.V.N.Murthy, Hindu, Aged about 8 years, Minor reptd his mother Natural Guardian Smt. Chinni Sanjana (R2)Rest do

NOTICE

The plaintiff filed the suit against respondent (Ch.V.V.N.Murthy) and during pendency of suit the sole respondent died as such the plaintiff filed petition to add R2,R3 as they are the LRs of deceased R1 and the matter is posted to 24-02-2023 for your appearance hence please take notice and appear before the Hon'ble Principal Junior Civil Judge's Court, Bheemunipatnam at 10.30 a.m, if you fail to appear either in person or through advocate the matter will be decided by the Hon'ble court. By order of the Hon'ble Court on **04-01-2023.**

SRI N.RAVI KUMAR
Advocate, Bheemunipatnam.
Date: 10-01-23 Cell : 9963817557

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER FORM-II NAMPALLY, AT: HYDERABAD
CC.NO. 398 OF 2022

Between:
Sohail Abbas and another ....Complainants

AND

1. Pothina Chandra Mouli
2. Sark Project India Pvt. Ltd. ....Opposite Party

To,
Pothina Chadra Mouli, S/o, Pothina Viswanadham Patrudu, Aged about 34 years Occ: Private Serice, R/o. H. NO. 13-104/1/1, Plot No. 44, Satabdhi Nagar, Chinnaushidivada, New duplex before Kishore Layout, Pendhurthi, Sujatha Nagar, Vishakapatnam, Andhra Pradesh- 530051.

NOTICE

Please take notice that the bove Complaint bearing **CC.NO. 398 OF 2022** is pending Before the Hon'ble District Consumer **Forum-II** Nampally, At: Hyderabad filed by Mr. Sohail Abbas for complention of the work which is not done correctly or left incomplete by the Opposite party **No.2**. teh above **CC** stands posted to **20.10.2023** for your appearane and counter if any. Please make it convenient to appear either personally or through an Advocate on **20.10.2023** at **10:30 A.M** in the above case. If you fail to appear the Hon'ble Court will treat you as Ex- Parte and proceed further in the above matter.

(BY THE ORDER OF COURT)

Counsel for the Complainant
Laxmi Anusha
T. Ali Mirza

Advocates
Flot.No.911, Renuka Shakti apartmetns Basheerabad - Hyd- 500029.

వాడవాడలా సిఐటియు పతాకావిష్కరణలు

పతాకావిష్కరణ చేస్తున్న స్వతంత్రకుమార్

ప్రజాశక్తి-యంత్రాంగం

ఈ నెల 17 నుంచి 22 వరకు బెంగళూరులో జరిగే సిఐటియు అఖిల భారత 17వ మహాసభ జయప్రదం కోరుతూ విశాఖ జిల్లాలో పలుచోట్ల సిఐటియు పతాకాలను ఆవిష్కరించారు. కార్మిక వాడల్లో, పరిశ్రమల ప్రాంతాల్లో ఎర్రజెండాలు మంగళవారం రెపరెపలాడాయి.

కలెక్టరేట్ : సిఐటియు అఖిల భారత మహాసభల్లో కార్మికవర్గం పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జగదాంబ వద్దగల సంఘం జిల్లా కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు కె.స్వతంత్రకుమార్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం కుమార్ మాట్లాడారు. మహాసభల ప్రాధాన్యతను తెలియజేశారు. 2024 సాధారణ ఎన్నికల్లో మోడీ కార్పొరేట్ విధానాలను ఓడించే విధంగా పోరాటాలు జరుపుతామన్నారు. ఏప్రిల్ 5న సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్తాధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.మణి, బి.జగన్, ఎం.సుబ్బారావు, వై.రాజు, జి.పోలేశ్వరరావు, కెవిపి చంద్రమౌళి, టి.నూకరాజు పాల్గొన్నారు.

పెందుర్తి : పెందుర్తి సిఐటియు కార్యాలయంలో సిఐటియు నాయకులు శంకరరావు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

వేపగుంట : సింహాచలంలో సిఐటియు గోపాలపట్నం జోన్ కార్యదర్శి సత్యనారాయణ, కొత్తరోడ్డ అనసూయ, గోపాలపట్నంలో ఉపాధ్యక్షులు బి.వెంకట్రావు పతాకావిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వరప్రసాద్, బాలు, వెంకటరమణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక: భెల్ యూనిట్‌లో సిఐటియు నాయకులు పి.కనకారావు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ భెల్ యూనిట్ ప్రధాన కార్యదర్శి ప్రకాష్, గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి వి.బాబూరావు, కె.విజయ్‌కుమార్, ఎస్.అప్పారావు, ఎస్.జగన్నాధరావు, కె.పవన్‌కుమార్, జి.రాంబాబు పాల్గొన్నారు.

మధురవాడలో...

గోపాలపట్నంలో...

పాత గాజువాక సెంటర్‌లో, గాజువాక, మిందిలోని సిఐటియు కార్యాలయాల్లో యూనియన్ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో సిఐటియు నాయకులు ఎ.లోకేష్, ఎం.రాంబాబు, జి.సుబ్బారావు, కె.కిరీటం, గొలగాని అప్పారావు, సిహెచ్ అప్పలరాజు, గోపాలరావు, దేవుడు పాల్గొన్నారు.

మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధి ద్రోణంరాజు కల్యాణ మండపంలో సిఐటియు నాయకులు బి.రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మధురవాడ జోన్ ప్రధాన కార్యదర్శి పి.రాజ్‌కుమార్, డి.అప్పలరాజు, కె.రాజు, కె.గోవిందు, యు.ఆదిలక్ష్మి, ఆర్.రవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరం : ఉక్కు బీసీ గేటు వద్ద కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఒవి.రావు, జి.శ్రీనివాస్, యు సోమేష్, పి.మసేను, కె.సత్యవతి ఎన్.చంద్రరావు, సింహాచలం, సోమునాయుడు, కె.మహేష్, పైడిరాజు, ముసలయ్య, వరహాలు, చట్టి నర్సింగరావు, నమ్మి దేవుడు, ముసలయ్య, వివి.రమణ, ఎ.రమణ, ఎం.మాణిక్యం, కాసులు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్వారీ తవ్వకాలకు అనుమతులు ఇవ్వొద్దు

ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు స్పష్టీకరణ

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం చందక పంచాయతీ జగన్నాధపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్- 1లో ఏనుగుకొండ క్వారీ గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దంటూ జగన్నాధపురం గ్రామస్తులు స్పష్టంచేశారు. క్వారీ తవ్వకాల అనుమతిపై జగన్నాధపురం గ్రామంలో డిఆర్‌ఓ శ్రీనివాస్‌మూర్తి, పొల్యూషన్ కంట్రోల్ అధికారి వెంకటేశ్వర్లు, మైనింగ్ అధికారి శాంతారావు ఆధ్వర్యాన మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. డిఆర్‌ఓ శ్రీనివాసరావు మూర్తి మాట్లాడుతూ, జగన్నాధపురంలో సుమారు 19.953 హెక్టార్లో గ్రావెల్ తవ్వకాలకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఉన్న సమస్యలపై తహశీల్దార్ లోకవరపు రామారావును అడిగి తెలుసుకున్నారు.

జగన్నాధపురం గ్రామస్తులు మతికాన జట్టయ్య, పాండ్రంకి రామారావు, బాకురుపాలెం సర్పంచ్ ధవళ నాగేశ్వరరావు, రైతులు గొర్లె అప్పలనాయుడు ఆల్తి రమేష్ అధికారులతో మాట్లాడుతూ, సర్వే నంబర్ 1లో సుమారు 40 మంది రైతులు జీడి మామిడి తోటలు వేసుకొని జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. కొండ గ్రావెల్ తరలించడానికి అనుమతులు ఇస్తే పక్కన ఉన్న పంట భూములు, గ్రామాలు కాలుష్యానికి గురవుతాయన్నారు. ఈ భూములపై ఆధారపడి అనేక కుటుంబాలు పశుపోషణ చేసుకొని జీవనం సాగిస్తున్నాయని వివరించారు. క్వారీ అనుమతులు వల్ల పంట భూములు బీడు భూములుగా మారే అవకాశం ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వరాదని, లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజాభిప్రాయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని డిఆర్‌ఓ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఓ శ్రీనివాసమూర్తి

కొట్లాట ఘటనపై జాయింట్ సెక్రటరీ విచారణ

ప్రజాశక్తి - ఆరిలోవ : శ్రీకృష్ణాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆదివారం విద్యార్థుల మధ్య జరిగిన కొట్లాట ఘటనపై సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జాయింట్ సెక్రటరీ ఎస్.సంజీవరావు మంగళవారం విచారణ చేపట్టారు. ముందుగా ఆయన వసతి గృహాలను పరిశీలించారు. అనంతరం ఆయన గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త రూపావతి, పాఠశాల ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్, దాడికి పాల్పడిన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బందిని వేర్వేరుగా పిలిచి విచారించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ, ఇక్కడ జరిగిన ఘటనపై ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు దాడికి పాల్పడిన విద్యార్థులపైనా, సిబ్బందిపైనా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

బాలల హక్కుల కమిషన్..

విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ, విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏపి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు. విద్యార్థుల కొట్లాట నేపథ్యంలో మంగళవారం ఆయన పాఠశాలను సందర్శించారు. గురుకుల పాఠశాలల సమన్వయకర్త రూపావతి, ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్, ఆరిలోవ సిఐ ఇమ్మాన్యుయేల్‌రాజు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన కూడా వేర్వేరుగా సమావేశమై విచారించారు.

నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని పాండ్రంగి గ్రామ పారిశుధ్య కార్మికులకు వార్డు మెంబర్ మహంతి శ్రీనివాసరావు 35 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామంలో మంగళవారం సమావేశం ఏర్పాటుచేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యు.అప్పారావు, ఆర్.శ్రీనివాస రావు, పి.కృష్ణారావు, మహేష్ పాల్గొన్నారు.

వికలాంగులకు జాబ్‌మేళా

ప్రజాశక్తి- పిఎం పాలెం : 6వ వార్డు పరిధి కొమ్మాదిలోని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులు శిక్షణ, ఉపాధి కేంద్రంలో యూత్ ఫర్ జాబ్స్ సహకారంతో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రం ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ, 2017 నుంచి 2022 వరకు తమ వద్ద శిక్షణ పొందిన సుమారు 96 మందికి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ ట్రెండ్స్ తదితరాల్లో ఉపాధి కల్పించేలా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు జీతం అందించేలా పలు సంస్థలు ముందుకొచ్చాయని చెప్పారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఐ.అబద్దం మాట్లాడుతూ, ఇకపై ఏటా ఆగస్టులో జాబ్‌మేళా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జాబ్స్ ఫర్ యూత్ సెంటర్ మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గంగధారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలం దేవస్థానంలో గంగధార వద్ద వారోత్సవాలను నిర్వహించారు. ఏటా ధనుర్మాసంలో ఆఖరి ఐదు రోజులు దారోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది ఇఒ వి.త్రినాధరావు ఆదేశాల మేరకు గంగధార ప్రాంతాన్ని శోభయమానంగా తీర్చిదిద్దారు. భోగి రోజు వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు.

నేరాలు ఘోరాలు

స్టీల్‌ప్లాంట్ భూముల ఆక్రమణలో ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నించిన ఆరుగురిని దువ్వాడ పోలీసులు అరెస్టు చేశారు. దువ్వాడ పోలీసులు, స్టీల్ ప్లాంట్ అధికారుల కథనం ప్రకారం... అగనంపూడి బీసీ కాలనీకి ఎదురుగా జాతీయ రహదారికి ఆనుకొని సర్వే నంబర్ 56లో స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఆరు ఎకరాల భూమి ఉంది. నిర్వాసితులమని చెప్పుకుంటూ కొంతమంది భూములు చదును చేస్తున్నారని సమాచారం అందడంతో స్టీల్ ప్లాంట్ అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చదును చేస్తున్న వారిని అరెస్టు చేశారు. నిర్వాసితులు కానప్పటికీ స్టీల్‌ప్లాంట్ భూమిలో కబ్జాలకు ప్రయత్నించడంతో పోలీసులు అరెస్టు చేశారని ప్రాథమిక సమాచారం. స్టీల్ ప్లాంట్ హెచ్ఆర్ చంద్రశేఖర్, శ్రీనివాస్‌తో పాటు స్టీల్ ప్లాంట్, దువ్వాడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని అల్లర్లు జరగకుండా భారీ ఎత్తున మోహరించారు.

అన్నదమ్ముల కొట్లాట

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం చందక గ్రామంలో మంగళవారం భూ సర్వే నిర్వహిస్తుండగా అన్నదమ్ముల మధ్య వివాదం చెలరేగి కర్రలు, మారణాయుధాలతో కొట్టుకున్నారు. గ్రామానికి చెందిన లోలుగు కృష్ణ, లోలుగు సూర్యనారాయణ, అప్పలనాయుడు మధ్య పంపకాల విషయంలో వివాదం చెలరేగింది. ఈ మేరకు ఇరువర్గాలు మహిళలు , యువకులు కర్రలతో ఒకరిపై ఒకరు దాడికి దిగారు. ఈ కొట్లాటలో లోలుగు కృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. తగరపువలస ఎన్నారై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

గంజాయితో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి- మధురవాడ : గంజాయి కలిగి ఉన్న పాత ముద్దాయిని పిఎం పాలెం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వై.రామకృష్ణ తెలిపారు. సిఐ కథనం ప్రకారం... ఒడిశా రాష్ట్రం నయాగడ ప్రాంతానికి చెందిన రావిదాసు ఏలియాస్ రవీంద్ర దాస్ పిఎం పాలెం ఆఖరి బస్ స్టాప్ ప్రాంతంలో నివాసముంటున్నాడు. ఇతనిపై పిఎం.పాలెం పోలీస్ స్టేషన్లో గంజాయితో పట్టుబడిన మూడు కేసులు ఉన్నాయి. ఆరు నెలలు జైలు శిక్ష కూడా అనుభవించాడు. మంగళవారం ఉదయం ఒడిశా నుంచి మూడు కేజీలు గంజాయితో కారుషెడ్ వద్ద బస్సు దిగాడు. ముందస్తు సమాచారం మేరకు ఎస్సై వెంకట్రావు తన సిబ్బందితో అతనిని అదుపులోకి తీసుకొని పరిశీలించారు. మూడు కిలోల గంజాయి లభ్యమైంది. గంజాయితోపాటు సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఉక్కునగరంలోని విశాఖ విమల విద్యాలయం రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జి.సురేఖ తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం ఉదయం కొత్త ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదుపుతప్పి ఆమె పడిపోయారు. తీవ్రగాయాలైన ఆమెను స్థానికులు స్టీల్ ప్లాంట్ జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అక్కడి నుంచి అంబులెన్స్‌లో కెజిహెచ్‌కు తరలించారు. స్టీల్‌ప్లాంట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. గాయపడ్డ సురేఖ గుంటూరు వాస్తవ్యులని, భర్త ఫార్మాసిటీలో ఉద్యోగం చేస్తూ స్టీల్‌ప్లాంట్‌లో అద్దెకు నివాసమంటున్నట్లు తెలుస్తోంది. వాహనం నడపడం రాక ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

పేకాట శిబిరంపై దాడి, నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి -యస్ రాయవరం : మండలంలోని దార్లపూడి గ్రామంలో పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. మంగళవారం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని, వారివద్ద నుండి రూ.56,240 నగదు,11 ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

కాలువ ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని మద్ది పంచాయతీ పరిధి తునిపోలం గ్రామంలో పల్లికొండ నుంచి వర్షపు నీరు పోయే కొండగెడ్డ కాలువ ఆక్రమణకు గురికాకుండా చూడాలని గ్రామానికి చెందిన చెందిన పలువురు ఎంపిపి కె.రాంబాబు నేతృత్వంలో తహశీల్దార్ లోకేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. కొండ గెడ్డ కాలువ ఆక్రమణ వల్ల గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు.

జిఒ 1పై నిరసనల హోరు

గాజువాకలో జరిగిన నిరసన కార్యక్రమంలో సుబ్బారావు తదితరులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిఒ 1 తీసుకొచ్చి మున్సిపల్ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ పలుచోట్ల మంగళవారం నిరసనలు మిన్నంటాయి.

గాజువాక: జిఒ 1 ను వ్యతిరేకిస్తూ, మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ గాజువాక జోనల్ కార్యాలయం ఆవరణలో సిఐటియు ఆధ్వర్యాన నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడున్నరేళ్లు అవుతున్నా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జిఒ 1ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 1 కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గొలగాని అప్పారావు, రమణ, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

కంచరపాలెం : జిఒ 1 ద్వారా మున్సిపల్ కార్మికుల శాంతియుత పోరాటాన్ని పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో రైతుబజార్ వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అక్కడ జిఒ 1 కాపీలను దగ్ధంచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ సెక్రటరీ ఒ అప్పారావు, నాయకులు బి.సింహాచలం, ఎమ్.ఈశ్వరరావు, పి.మూర్తి, ఎస్ శ్రావణ్, మహేశ్వరి, పి.రాజు, సీత, శ్రీనివాస్, కంతల్లి తదితరులు పాల్గొన్నారు.

పిఎం పాలెం : మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టులు ఖండిస్తూ, జిఒ 1 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మధురవాడ జోనల్ కార్యాలయం కార్మికులతో కలిసి సిఐటియు నాయకులు నిరసన చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.రాజుకుమార్, డికె.అప్పలరాజు, ఎంవి.ప్రసాద్, సిహెచ్.శేషుబాబు, కె.నాగరాజు, ఎస్.రామప్పడు, జి.విజయ్, కె.కొండమ్మ, ఎం.ఆదిలక్ష్మి, నర్సింగ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ లేబర్ గేటు, బీసీ గేట్ల వద్ద కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఆధ్వర్యాన భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. జిఒ 1ను తక్షణమే రద్దుచేయాలని నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ, జిఒ 1ను వెంటనే రద్దు చేయకపోతే ఆందోళనను తీవ్రతరం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.సత్యవతి పాల్గొన్నారు.

లీగల్ వికేకర : అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జిఒ -1 పై న్యాయవాద సంఘాలు, రాజకీయ పార్టీల లీగల్ సెల్ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిఒ 1 రాజ్యాంగ విరుద్ధమని, భావ ప్రకటన స్వేచ్ఛకు విఘాతం కల్పిస్తుందని, వెంటనే రద్దు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్, విశాఖపట్నం యూనిట్ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బివి రామాంజనేయరావు, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్‌రావు, చాట్ల ఆనందరెడ్డి, కార్యదర్శులు బగాది తులసీదాసు, ఐఎఎల్ ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ సీనియర్ న్యాయవాది ఐఎం అహమ్మద్, టిడిపి లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్, జనసేన లీగల్ సెల్ ప్రతినిధి కళావతి, వివిధ న్యాయవాద సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కంచరపాలెంలో జిఒ 1 కాపీని దగ్ధం చేస్తున్న నేతలు

గందరగోళంగా ఇపిఎఫ్ సర్క్యులర్

ప్రజాశక్తి -ములగాడ : గందరగోళంగా ఉన్న ఇపిఎఫ్ సర్క్యులర్‌ను వివరాలతో జారీ చేయాలని ఇపిఎఫ్ పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్ డిమాండ్‌చేశారు. మల్కాపురం జోన్ సిఐటియు కార్యాలయంలో మంగళవారం పెన్షనర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక ప్రాంత పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కె.నూకరాజు, హుస్సేన్ మాట్లాడుతూ, గతంలో పోరాటాల ద్వారా రెండు ఇంక్రిమెంట్లు సాధించుకున్నామని, అదే స్ఫూర్తితో కనీస పెన్షన్ రూ.9 వేలు, డిఎ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సిహెచ్ తమ్మారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జె.కోటేశ్వరరావు, ఎం.సూర్యారావు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి- ములగాడ : జివిఎంసి 60వ వార్డులోని 330వ సచివాలయ పరిధి లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలను కార్పొరేటర్ పివి.సురేష్ మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో గులాల రాజు, అనీల్, కోరాడ శ్రీను, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి-కంచరపాలెం : రైతుబజార్‌లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారులను ఆకర్షించాలని జిల్లా వ్యవసాయ, వాణిజ్య మార్కెటింగ్ అధికారి యాసిన్ సూచించారు. మద్రిపాలెం రైతుబజార్‌ను మంగళవారం ఆయన సందర్శించి, కూరగాయలు, వివిధ ఉత్పత్తుల నాణ్యతను పరిశీలించారు. బోర్డుపై ఉన్న ధరకు మాత్రమే కూరగాయలు విక్రయించాలని చెప్పారు.

దళితుని షెడ్డు తొలగింపు అన్యాయం

ప్రజాశక్తి-పెందుర్తి : మండలంలోని సరిపల్లిలో దళితుడు బంగారు రాజు షెడ్‌ను తొలగించడం అన్యాయమని బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు బోని కృష్ణ పేర్కొన్నారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పదేళ్లుగా రెల్లి కాలనీలో బంగారి వెంకట అప్పారావు నివాసం ఉంటున్నారని, వికలాంగుడని చూడకుండా అధికారులు తొలగించడం దుర్మార్గమన్నారు. ఇదే గ్రామంలో బంజరు భూముల్లో అపార్ట్‌మెంట్లు, గృహాలు నిర్మించినప్పుడు రెవెన్యూ అధికారులు ఏమయ్యారని ప్రశ్నించారు. భూ కబ్జాలు పెరిగినా ప్రస్తుత తహశీల్దార్ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో రమణ, సూరిబాబు, నాగరాజు, ప్రేమ్‌కుమార్, రామారావు పాల్గొన్నారు

వ్యాధుల నిర్మూలనకు ప్రజల సహకారం

ప్రజాశక్తి -కంచరపాలెం : సీజనల్ వ్యాధుల నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని ఎంపిహెచ్‌వి కృష్ణమోహన్ పేర్కొన్నారు. జీవీఎంసీ మలేరియా విభాగం ఆధ్వర్యాన మంగళవారం మద్రిపాలెం రైతు బజార్లో రైతులకు, వినియోగదారులకు సీజనల్ వ్యాధుల ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలంతా వారానికి ఒకరోజు డ్రై డే పాటించాలని, దోమలు పెరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎస్ సిహెచ్ భవాని, నోడల్ అధికారి కె.నాగేశ్వరరావు, రైతు బజార్ ఈవో కె.వరహాలు, కె.ప్రతాప్ పాల్గొన్నారు.

ప్రపంచ హిందీ దినోత్సవం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక పిఎస్ఎం జివిఎంసి ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ హిందీ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, పద్య పఠన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కెఎస్ఆర్.కృష్ణారావు గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు ప్రధానోపాధ్యాయులు తిరుమల శ్రీదేవి పాల్గొన్నారు.

ఐఎన్‌టియుసి కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -ములగాడ : ఐఎన్‌టియుసి నూతన సంవత్సరం కేలండర్‌ను పారిశ్రామిక ప్రాంతంలోని యూనియన్ కార్యాలయంలో జిల్లా మాజీ అధ్యక్షులు కె.బలరాం మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. ప్రభుత్వ ఆస్తులను అమ్ముకుంటూ పోతున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చివేస్తూ కార్మికులకు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. ఈ చర్యలపై అన్ని కార్మిక సంఘాలు కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు మంత్రి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి బోగవిల్లి నాగభూషణం, ఇండియన్ నేవీ సివిల్ ఎంప్లాయిస్ మాజీ ప్రధాన కార్యదర్శి బిఎస్.ప్రకాశరావు, కార్య నిర్వాహక అధ్యక్షులు బి.తాతారావు, కె.పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఐఎన్‌టియుసి ప్రతినిధులు

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం అమలుపై 12న సదస్సు

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలుచేయాలని కోరుతూ ఈ నెల 12వ తేదీన అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు వైటి దాస్ పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం మార్చి 23తో చట్టం పదేళ్ల గడువు తీరి పోతున్నందున ఈ సబ్‌ప్లాన్ చట్టం శాశ్వతంగా అమలు జరిపి దళిత గిరిజనుల అభివృద్ధికి, సాధికారతకు, బాటలు వెయ్యడం కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు గురువారం ఉదయం10గంటలకు అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సెంటర్ ఫర్ దళిత స్టడీస్ వ్యవస్థాపకులు మల్లేపల్లి లక్ష్మయ్య, ఉత్తర, దక్షిణ భారతదేశ సామాజిక సంఘాల సమన్వయ సంఘం దళిత శోషన్ ముక్తిమంచ్ జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జెవి.ప్రభాకరరావు, ఆర్‌పిఐ జాతీయ ఉపాధ్యక్షులు బి.కల్యాణరావు, సామాజిక కార్యకర్త డాక్టర్ కోరెడ్ల రమాప్రభ, దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.చిట్టిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి లోకనాథం, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోరాబు సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. అధిక సంఖ్యలో దళిత గిరిజన సంఘాలు, ప్రజా సంఘాల కార్యకర్తలు, అభ్యుదయ వాదులు, మేధావులు ప్రజాస్వామిక వాదులు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

12న రాష్ట్ర సదస్సు

భీమునిపట్నం : కెవిపిఎస్ ఆధ్వర్యాన ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలనే డిమాండ్‌తో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగం లక్ష్మి తెలిపారు. సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

ఉద్యోగుల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-ఉక్కునగరం : రాజ్యాంగ హక్కులపై ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ఉక్కు హౌస్‌లో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్‌కు చెందిన సుమారు 59 మంది ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌ఆర్ సిజిఎం కల్లూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం పూర్తిగా అమలుచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కంచెర్ల సంజీవరావు, వి.తిరుపతిరావు, ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్, సెల్ ఆఫీసర్, జగదేవ్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొండా తౌడన్న, జనరల్ సెక్రెటరీ బయ్యే మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.సత్యనారాయణ, మోహన్ బాబు, పుల్లారావు, గణేష్, వేణుగోపాలరావు, ఫణీంద్రబాబు, దేవుడమ్మ, రమ్యశ్రీ పాల్గొన్నారు. బుధవారం ఒబిసి ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించనుంది.

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : పండుగ వేళలో ఆటో ఎక్కి ప్రయాణికులకు మరిచిపోయిన వస్తువులను తిరిగి ఇచ్చేయాలని ఆటో డ్రైవర్లకు నాలుగో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ వాణిశ్రీ సూచించారు. 80 అడుగుల రోడ్డులో సాయి గణేష్ ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మద్యం తాగి ఆటో నడపవద్దని, స్కూల్ పిల్లలను ఆటోలో సరిపడా మాత్రమే ఎక్కించాలని సూచించారు. విధిగా నిబంధనలు పాటించాలన్నారు.

ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-పెందుర్తి : మండలంలోని జగనన్న ఇళ్ల లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపిపి మదుపాడు నాగమణి, సర్పంచ్ దూది విజయలక్ష్మి కోరారు. మండలంలోని ఎస్‌ఆర్.పురం గ్రామంలో జగనన్న లబ్ధిదారులతో వారు సమావేశమయ్యారు. ముందుగా లబ్ధిదారుల సమస్యలనడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిపి నాగమణి మాట్లాడుతూ, ఇచ్చిన గడువులోగా నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. సమస్యలేమైనా ఉంటే పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు

ముగిసిన జర్నలిస్టుల క్రీడలు

ప్రజాశక్తి-సీతమ్మధార : వైజాగ్ జర్నలిస్టుల ఫోరం, సిఎంఆర్, ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న జర్నలిస్టుల క్రీడలు మంగళవారంతో ముగిశాయి. జర్నలిస్టుల క్రికెట్ ఫైనల్ పోటీల్లో వీడియో జర్నలిస్టులు విన్నర్‌గా, ఆంధ్రజ్యోతి జట్టు రన్నర్‌గా నిలిచాయి. సాక్షి, ఆంధ్రప్రభ జట్లు సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచాయి. జర్నలిస్టుల క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ బహుమతులు ప్రదానం చేశారు. ఇండోర్ గేమ్స్ విజేతలకు మేయర్ హరి వెంకట కుమారి, కంచర్ల సినీ హీరో ఉపేంద్ర బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, సమాజం కోసం అంకితభావంతో నిరంతరం పనిచేసే జర్నలిస్టులు ప్రగతి సాధకులు అని అభివర్ణించారు. జర్నలిస్టుల క్రీడా సంబరాల్లో తాను భాగస్వామ్యం కావడం సంతోషం కలిగించిందన్నారు. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, విద్య, వైద్యంతో పాటు జర్నలిస్టుల క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. పది రోజుల పాటు 22 కేటగిరిలలో స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఆర్‌వివి సంగీత విభావరి ఆకట్టుకుంది. అనంతరం అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజెఎఫ్ ఉపాధ్యక్షుడు ఆర్.నాగరాజ్ పట్నాయక్, కార్యదర్శి దాడి రవికుమార్, విశాఖ స్పోర్ట్స్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉమా శంకర్‌బాబు, చైర్మన్ నరసింహారావు, కోశాధికారి భాస్కర్, పిటిఐ భాస్కర్, కార్యవర్గ సభ్యులు ఎమ్మెస్సార్ ప్రసాద్, డి.గిరిబాబు, పి.వరలక్ష్మి, ఇరోతి ఈశ్వరరావు, మాధవరావు, శేఖర్ మంత్రి, దివాకర్ గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో 'ఇదేం ఖర్మ..రాష్ట్రానికి'

ప్రజాశక్తి-సింహాచలం: జివిఎంసి 98వ వార్డు పరిధి గాంధీనగర్‌లో వార్డు టిడిపి అధ్యక్షులు పంచదార శ్రీనివాసరావు ఆధ్వర్యాన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. స్థానికులను సమస్యలనడిగి తెలుసుకున్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, యువతకు ఉపాధి లేదని స్థానికులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో జి.వెంకటరమణ, రాజనాల సత్యారావు, తాళ్ల నాగరాజు పాల్గొన్నారు.

సిఐటియు జెండా ఆవిష్కరణలు

జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి

బెంగుళూరులో ఈనెల 18 నుంచి 21 వరకు జరిగే సిఐటియు 17వ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆ సంఘం జెండాలను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు జి.కుమారితో కలిసి సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వి.వి.శ్రీనివాసరావు, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి నాగశేషు, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి గంట శ్రీరామ్, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.బాలకృష్ణ, ఎస్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి నూక అప్పారావు, అంగన్వాడీలు పాల్గొన్నారు. సిఐటియు 17వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద సిఐటియు పతాక ఆవిష్కరణ చేశారు. ఆర్ఎఆర్ఎస్ టైం స్కేల్ వర్కర్లు, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద సిఐటియు నాయకులు కన్నూరు నాయుడు, ఫార్మాసిటీలో ఐటీసీ జంక్షన్ వద్ద కర్రి పోతి నాయుడు సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సిఐటియు జాతీయ మహాసభలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గేదెల అప్పారావు, కే వెంక నాయుడు, పి చిన్నారావు, ఏ రాజు తదితరులు పాల్గొన్నారు

మునగపాక రూరల్ : సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు వివి శ్రీనివాసరావు, ఎస్ బ్రహ్మాజీ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక స్టేట్ బ్యాంక్ ఆవరణలో సిఐటియు జెండాను వారు ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ, కార్మికులపై భారాలను మోపుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అంజలి, రామలక్ష్మి, నాగమణి, హేమలత, ఆశా వర్కర్స్ కుమారి, మద్దాల జయ పద్మ పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు

కశింకోట : కశింకోటలో సిఐటియు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు డి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం యజమానులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, స్టీల్ ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి తనూజ, శ్రీదేవి, భార్గవి, చిన్న, శ్యామల, సిహెచ్ అమ్మాజీ, కె లక్ష్మి, జ్యోతి, మహేశ్వరి, కుమారి పాల్గొన్నారు.

కేన్సర్ పరీక్షలు చేస్తున్న వైద్యులు

రమణాజీ ట్రస్టు ఆధ్వర్యాన కేన్సర్ పరీక్షలు

ప్రజాశక్తి-చోడవరం : రమణాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఉషోదయ డిగ్రీ కళాశాల వద్ద హోమియో బాబా కేన్సర్ రీసెర్చ్ ఆధ్వర్యంలో మంగళవారం కేన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 59 మందికి పరీక్షలు చేశారు. కేన్సర్ రోగాన్ని ముందుగా గుర్తించినట్లయితే నివారణ సాధ్యమవుతుందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ డిగ్రీ కళాశాల చైర్మన్ జె.రమణాజీ, డాక్టర్ తరుణ్ పాల్గొన్నారు.

అస్వస్థతకు గురైన కార్మికులకు పరామర్శ

ప్రజాశక్తి - పరవాడ : పరవాడ ఫార్మాసిటీలోని సువేన్ లైఫ్ సైన్స్ పరిశ్రమలో ఈ నెల 7న అమోనియం గ్యాస్ పీల్చడంతో పరిశ్రమలో తీవ్ర అస్వస్థకు గురైన ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్మికులను ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు. కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురి కావడానికి గల కారణాలని అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎయిర్ సూట్ వేసుకొని పని చేస్తున్న కార్మికుడు ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయినట్లు, అనంతరం శనివారం పరిశ్రమకు చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొంత సమయం ఉంచిన తర్వాత విశాఖపట్నం ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించినట్లు చెప్పారు. ఇలాంటి సంఘటనలు ఈ పరిశ్రమలో గతంలో కూడా చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. దీనిపై ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని, సమగ్ర విచారణ చేయాలని, సోషల్ ఆడిట్ నిర్వహించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. గాయపడిన ఎస్.అప్పారావుకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

చెరుకు ఫ్యాక్టరీలను తెరిపించాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో మూతపడ్డ చెరుకు ఫ్యాక్టరీలను తెరిపించి కార్మికులను రైతులను ఆదుకోవాలని కోరుతూ ఏపీ రైతు సంఘం, చెరకు రైతు సంఘం నాయకులు మేక సత్యనారాయణ, వేచలపు కాసుబాబు ఆధ్వర్యంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ కల్పనకుమారికి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీల విపరీత జోక్యం, పాలకవర్గాల అసమర్ధ వల్ల ఫ్యాక్టరీలు మూతపడ్డాయన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే వీటిని ఆధునీకరించి క్రషింగ్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వై ఎన్ భద్రం, కే శంకర్రావు, ప్రజా రాజకీయ వేదిక వ్యవస్థాపకుడు కనిశెట్టి సురేష్ బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కొణతాల హరినాథ్ బాబు పాల్గొన్నారు.

తైక్వాండోలో ఎంపికలు

ప్రజాశక్తి-చోడవరం : ఆంధ్ర ప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యాన ఈనెల 6, 7, 8 తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన 31 మంది తైక్వాండో క్యోరిగి రిఫరీ, రిఫ్రెషర్ సెమినర్, బ్లాక్ బెల్ట్ డాన్‌కు అర్హత సాధించినట్లు తైక్వాండో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లం మురళీకృష్ణ తెలిపారు. వీరు ఎంపిక పట్ల రాష్ట్ర ఆర్గనైజింగ్ ఇన్‌ఛార్జి డి.వామనాచారి, ఈవెంట్ ట్రెజరర్ చవల చంద్ర శేఖర్, మేనేజర్ కోచ్ కొల్లిపార ప్రదీప్ కుమార్, ఆర్గనైజర్ విన్ తైక్వాండో అకాడమిస్ పి.విన్నిష్, కోచ్ దూళం వెంకట రమేష్‌ను తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ టి హర్ష వర్ధన్ ప్రసాద్ అభినందించారు.

వణికిస్తున్న చలి

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : చలి తీవ్రతకు ప్రజలు గజగజలాడుతున్నారు. శీతల గాలుల ప్రభావానికి ప్రజలు వణుకుతున్నారు. చలి మంటలతో ఉపశమనం పొందుతున్నారు. ఏజెన్సీలో చలి తీవ్రత వుండడం సాధారణం. ఈ ఏడాది మైదాన ప్రాంతంలోనూ చలి విపరీతంగా ఉంది. సాయంత్రం అయ్యేసరికి చలిగాలులు పెరగడంతోపాటు మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో రాత్రి ఉష్ణోగ్రతలు అత్యల్పంగా నమోదవుతున్నాయి. మంగళవారం పలుచోట్ల పది డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో నాలుగైదు రోజులు చలి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

మాట్లాడుతున్న జనసేన నాయకులు సురేష్‌బాబు

ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-అనకాపల్లి

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని జనసేన పార్టీ యువశక్తి అనకాపల్లి, చోడవరం నియోజకవర్గాల ఇన్‌ఛార్జి చింత సురేష్ బాబు విమర్శించారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌కు పవన్ కళ్యాణ్‌ను తిట్టడంతోనే సమయం సరిపోతుందని ఎద్దేవా చేశారు. పవన్‌ను తిట్టడం ద్వారా రానున్న ఎన్నికల్లో తిరిగి టిక్కెట్టు పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈనెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో ఉత్తరాంధ్ర వెనుకబాటు తనంపై భారీ ఎత్తున సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. 2024 ఎన్నికల శంఖారావాన్ని తమ నాయకుడు పవన్ కళ్యాణ్ రణస్థలం నుంచి ప్రారంభించనున్నారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలపై వంద మంది యువకులు ఆ వేదిక ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడిస్తారన్నారు. పెద్ద ఎత్తున యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యువశక్తి నాయకులు కోట్ని సూరిబాబు, గంజి సత్యారావు, పేరం జగదీష్, గొర్లి ప్రసాద్ పాల్గొన్నారు.

14 నుంచి ఫోర్ బౌండరీ క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి -అనకాపల్లి

సర్వేజనా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఫోర్ బౌండరీ క్రికెట్ పోటీలను ఈనెల 14 నుంచి 16 వరకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం క్రికెట్ కప్పు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ టోర్నమెంటుకు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి గంటి రవికుమార్, ఎస్‌డి గ్రూప్స్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్, కెఆర్‌సి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాండ్రేగుల చందు, పొంద్రంగి దయ ప్రోత్సాహకులుగా వ్యవహరిస్తున్నారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతుల కింద రూ.10వేలు, రూ.5వేలు, షీల్డ్‌లు ప్రదానం చేయనున్నారు. ఇతర వివరాలకు 9949454452, 9000849678 నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ రేపాక మధు, ఎన్‌హెచ్‌ఆర్‌పిఎఫ్ పట్టణ కార్యదర్శి కోరిబిల్లి హరి, ఆడారి సతీష్, కుసరాజు, కొణతాల శ్రీను, ఆళ్ల ప్రేమ్, జోగా దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలపై ధర్నా

ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి- మునగపాక రూరల్

అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను కోరుతూ స్థానిక మండల కార్యాలయం ఆవరణలో మంగళవారం ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బ్రహ్మాజీ మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫేస్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని, గ్రామాల్లో నెట్ సౌకర్యం లేక, అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లు పనిచేయక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగనవాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని, లబ్దిదారులకు ఇచ్చే పౌష్టికాహారం క్వాంటిటీ పెంచాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, అంగన్వాడీలపై పని భారం తగ్గించి, వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ బాబ్జికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి అంజలి, సిహెచ్ అరుణ, హేమ, ఉమా, లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి నాగ శేషు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను అధికారులు రకరకాలుగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రూ.11,500 వేతనాలు ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకుంటున్నారన్నారు. నాసిరకం ఫోన్లు ఇచ్చి రకరకాల యాప్‌లు తీసుకొచ్చారని, అవి ఓపెన్ కావట్లేదని, సిగ్నల్ వచ్చే స్థలానికి వెళ్లి అప్లోడ్ చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. కొత్తగా విద్యార్థి బరువు, ఫోటో ఉంటే గాని సబ్మిట్ కాలేదని, ఫేషియల్ అటెండెన్స్ అప్లోడ్ కొత్తగా తీసుకువచ్చారని తెలిపారు. ఈ పనులకు వేతనాలు లింకప్ చేశారని, మొబైల్లో వారు ఇచ్చే డేటా ఎంట్రీకే సరిపోలేదని, ఈ నేపథ్యంలో తాము ఎలా పనులు చేయాలో అర్థం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ పోషణకు సంబంధించి సరుకులు సక్రమంగా రాలేదని, అయినా మెనూ ప్రకారం వండాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. నక్కపల్లి ప్రాజెక్టులో మెనూ అమలవుతున్నా బిల్లులు చెల్లించలేదన్నారు. పండగ వస్తున్నా నేటికీ జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం దుర్గారాణి, గౌరవ అధ్యక్షులు జి కుమారి పాల్గొన్నారు.

ఆరోగ్యశాఖ అధికారుల కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఆరోగ్యశాఖ కేలండర్‌ను మంగళవారం డిఎం అండ్ హెచ్‌ఒ డాక్టర్ హేమంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఒ కెవి జ్యోతి, పి సతీష్, బి భాస్కరరావు, డి ఝాన్సీ రాణి, చంద్రశేఖర్, అబ్దుల్ రషీద్, ఎంఎస్‌వి ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్‌ఒ డాక్టర్ హేమంత్

పశువులకు పరీక్షలు చేస్తున్న పశు వైద్యాధికారులు

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని ఏనుగు తుని గ్రామంలో జగనన్న పాల వెల్లువలో భాగంగా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ కొప్పాక నాగమణి శిబిరాన్ని ప్రారంభించారు. 44 పశువులకు గర్భ కోశ చికిత్సలు చేసి ఉచితంగా మినరల్ మిక్చర్ ప్యాకెట్లను అందజేశారు.. ఈ సందర్భంగా జిల్లా పశు వర్ధక శాఖ అధికారి బెహరా భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రతి పశు రైతుకు సకాలంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు గణాభివృద్ధి సంస్థ ఈఓ డాక్టర్ రామ మోహన్ రావు, జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ బి.సౌజన్య, పశు వైద్యాధికారులు భానుబాబు, చైతన్య మణి, సంధ్య, సిబ్బంది రాజేష్, అశ్విని, రూప, సత్యనారాయణ పాల్గొన్నారు.

'మారేపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం'

దేవరాపల్లి : మండలంలోని మారేపల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. గ్రామ సచివాలయం భవనం, హెల్త్ క్లినిక్ సెంటర్, సామాజిక భవనాలను ప్రారంభించారు. అనంతరం గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జడ్పిటిసి కర్రి సత్యం, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, సర్పంచ్ ఆవుగడ్డ కన్నతల్లి, ఎంపిటిసి ఆవుగడ్డ రమాదేవి, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, ఎంఇఒ సిహెచ్ రవీంద్రబాబు పాల్గొన్నారు.

సకాలంలో పూర్తి చేసిన పనులకు బిల్లుల చెల్లింపు

ప్రజాశక్తి- కె.కోటపాడు : గ్రామాల్లో సకాలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లిస్తామని పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ బాబు నాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని మేడిచర్ల, సూరెడ్డిపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించి భవనాలను, పలు రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన పనులను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం బిల్లులు చెల్లించటానికి నిధుల కొరత లేదన్నారు. మేడిచర్లలో పూర్తి చేసిన రైతు భరోసా కేంద్రం, సచివాలయ భవనం, హెల్త్ క్లినిక్‌లను పరిశీలించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును తారువలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఎస్‌సి రవీంద్ర, ఇఇలు శ్రీనివాస్, వీరనాయుడు, ప్రసాద్, డిఈ రమణ తదితరులు ఉన్నారు.

మత్స్యకారులకు ద్విచక్ర వాహనాల పంపిణీ

ప్రజాశక్తి- దేవరాపల్లి : ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా మాడుగుల నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన 17 మంది మత్స్యకారులకు మోటార్ సైకిళ్ళను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని మారేపల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జెడి లక్ష్మణరావు, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి ఎంఆర్ ఆశాజ్యోతి, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, జడ్పిటిసి కర్రి సత్యం, సర్పంచ్ ఆవుగడ్డ కన్నతల్లి, వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, మాజీ సర్పంచ్ ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, కోటిపల్లి నాయుడు పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనాలు అందజేస్తున్న డిప్యూటీ సిఎం బూడి

అసైన్డ్ భూముల అమ్మకాలను నిలువరించాలి

- లేకుంటే జెండాలు పాతి పేదలకు అప్పగిస్తాం
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకన్న

ప్రజాశక్తి- దేవరాపల్లి

జిల్లాలో అసైన్డ్ భూముల అమ్మకాలను అధికారులు నిలవరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలోని వి.మాడుగుల నియోజకవర్గం అసైన్డ్ భూముల అమ్మకాల్లో మొదటి స్థానంలో ఉందని, దీనిని వెంటనే నిలుపుదల చేయకపోతే పేదలు గ్రామాలు వదిలి వెళ్లి పోవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేవరాపల్లి మండలం చింతలపూడి, తామరబ్బ, వాలాబు, గర్సింగి, చీడికాడ మండలం గంటు చినకొనాం, కోండ్ల కొత్తూరు, ముడిచర్ల, గొప్పూరు, గుడివాడ, వాకపల్లి, వి.మాడుగుల మండలం శంకరం, అవురువాడ, పొన్నవోలు, జాలంపల్లి, రాయిపాలెం, ఎల్.గవరవరం, కాంకోట తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని తెలిపారు. పేదలకు, గిరిజనులకు డబ్బులు ఆశ చూపించి పట్టణ ప్రాంతాలకు చెందిన ధనవంతులు ఈ భూములను స్వాధీనం చేసుకుంటున్నారని విమర్శించారు. అసైన్డ్ భూముల కొనుగోలు, అమ్మకాలు చెల్లుబాటు కావని కనుక 99 సంవత్సరాలం లీజులు పేరుతో స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు. వీటిపై రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే జరిపి వాటిని స్వాధీనం చేసుకొని పేదలకు తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మార్చిలో నెలలో పెద్ద ఎత్తున సిపిఎం భూపోరాటం నిర్వహించి అన్యాక్రాంతమైన భూముల్లో జెండాలు పాతి ఆ భూములను తిరిగి పేదలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు.

విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు

రంగవల్లులు వేస్తున్న అయ్యన్న విద్యార్థినులు

ప్రజాశక్తి- కె.కోటపాడు

స్థానిక అయ్యన్న విద్యా సంస్థలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతిని ప్రతిబింబించే విధంగా తీర్చిదిద్దిన రంగవల్లులు అందరినీ ఆకర్షించాయి. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో విశేషంగా అలరించారు. పల్లె వాతావరణాన్ని తలపించేలా నిర్మించిన తాటాకు ఇల్లు, ఎద్దుల బండి, గంగిరెద్దులు, హరిదాసుల వేషధారణలు, బొమ్మల కొలువు, పాడి, పంటల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఉత్సాహపూరితంగా భోగి మంటలు వేశారు. పలు రకాల సాంప్రదాయ పిండి వంటల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్యాలతో పాఠశాల ప్రాంగణం పండగ శోభ సంతరించుకుంది. అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాసీం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముగ్గుల పోటీలు, పిండివంటల ప్రదర్శన పోటీల విజేతలకు మాజీ సర్పంచ్ చల్లా శకుంతల, ఆర్‌ఐలు జానకి, తరంగిణి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. వీరికి డాక్టరు ఖాసీం జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరీష్, సతీష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సబ్బవరం : మండల కేంద్రంలోని ఆర్కిడ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను పాఠశాల ప్రిన్సిపాల్ వావిలపల్లి స్వామినాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేసి విద్యార్థులు పాటలు పాడుతూ వినోదాన్ని పంచుకున్నారు. రంగులతో ముగ్గులు వేసి చూపరులను ఆకట్టుకున్నారు. చిన్నారులకు పుష్పాలతో దీవించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బి. రాజు, సిహెచ్. ఉమామహేష్, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న చిన్నారులు

3 లక్షల చేప పిల్లలు విడుదల

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని రైవాడ జలాశయంలో 3లక్షల చేప పిల్లలను ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి మంగళవారం విడుదల చేశారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా చేప పిల్లలను మంగళవారం సాయంత్రం రైవాడ జలాశయంలో విడుదల చేసినట్లు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఎంఆర్ ఆశాజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడీ లక్ష్మణరావు, జడ్పీటీసీ కర్రి సత్యం, వైస్ ఎంపీపీ ఉగ్రోకుల గంగ భవాని, సర్పంచ్ చల్లా లక్ష్మి, చల్లా తాతియ్యలు, యు.అప్పారావు, పాల్గొన్నారు.

నేషనల్ జంబోరీలో విద్యార్థులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఈనెల 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాజస్థాన్ పాలీలో జరిగిన 18వ నేషనల్ జంబోరీలో దేవరాపల్లి మండలం ఎ.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు, స్కౌట్ మాస్టర్ జి.సంధ్యారాణి పాల్గొన్నారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.స్వర్ణలత మంగళవారం తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ జంబోరీ జరుగుతుందని, ఈ ఇందులో వివిధ కార్యక్రమాలలో తమ విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించాలని వెల్లడించారు. జంబోరికిలో పాల్గొన్న విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి సిహెచ్. రవీంద్రబాబు, అభినందనలు తెలిపారు.

వాడ్రాపల్లిలో 'ఫ్యామిలీ ఫిజిషియన్'

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు ఈ కాన్సెప్ట్ ఎంతో దోహదపడుతుందన్నారు. పీహెచ్సీ వైద్యాధికారి సబ్బం ఆధ్వర్యంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దేవకాంత, హెల్త్ సూపర్వైజర్ ఉమా మహేష్, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

భూముల రీ సర్వేతో రైతులకు మేలు

ప్రజాశక్తి- కె.కోటపాడు : భూముల రీ సర్వేతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని రీ సర్వేయర్ స్పెషల్ డిటి బి.సూరి అన్నారు. మంగళవారం మండలంలోని ఆర్లె అగ్రహారం రెవెన్యూ పరిధిలో సమగ్ర భూ సర్వేను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్లె అగ్రహారం గ్రామ పరిధిలో 650 ఎకరాలు భూమిని సర్వే చేయవలసి ఉంటుందని, అందుకు రైతులంతా సహకరించాలని కోరారు. మండల సర్వేయర్ రామచంద్ర మూర్తి, వీఆర్వో కృష్ణ కుమార్, గ్రామ సర్వేయర్ కేశవ, మండ రమణమూర్తి, పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద వినతిపత్రం చూపుతున్న చిన్న భీమవరం గ్రామస్తులు

ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్యలకు వినతి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని ఆర్ భీమవరం శివారు చిన్న భీమవరం గ్రామంలో ప్రభుత్వ భూమి సుమారు 100 ఎకరాల వరకు గ్రామానికి చెందిన కొంతమంది ఆక్రమించుకున్నారని, వాటిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు మంగళవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ వెలుగుల రాములమ్మ రాజారావు స్థానిక వైసీపీ నేతలు కవల సతీష్ తదితరులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు 100 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటూ విద్యుత్ సౌకర్యాలు సైతం సమకూర్చుకొని భూములను పండించుకుంటున్నారని తెలిపారు. తప్పుడు రికార్డులతో ఆర్వోఆర్ సైతం చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. వార్డు సభ్యులు రాజా రచన అప్పలనాయుడు, పాలపు రెడ్డి అప్పారావు, సేనాపతి రమణాజీ, రాయి శ్రీను, గుంతని చిలక రాజు, మండపాక శ్రీను, వెలంక్యాయల తాతయ్యలు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఏఎంఎఎల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో బోటనీ అధ్యాపకులు ప్రొఫెసర్ ఎం.హరిబాబు తన తల్లి జ్ఞాపకార్థం మండలంలోని వెంకుపాలెం ఉదయ శాంతి ఆశ్రమంలోని వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సాయానికి రూ.10వేలు సంస్థ ద్వారా రూ.5వేలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎల్ యేసు బాబు, కళాశాల గవర్నమెంట్ బాడీ ప్రెసిడెంట్ కెఎస్ఎన్ మంగరాజు, కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ డాక్టర్ జి జయ బాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్ హరినాథ్, ఏఎస్ఎన్ మూర్తి, భాను అనిల్, ఏసుబాబు సౌజన్య, మణి వాలంటీర్లు పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- చోడవరం : సిబిఐ మాజీ జెడి వి.లక్ష్మీనారాయణ చోడవరం పర్యటనలో భాగంగా మంగళవారం వెంకన్నపాలెంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జ్యుడీషియల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న బోరా అప్పలరాజు ఇంటి వద్ద జ్యుడీషియల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వివేకానంద జయంతి సందర్భంగా కొటేషన్‌తో వున్న పేపర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నన్నయ్య యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ముత్యాలనాయుడు, బూర అప్పలరాజు, ఊరిగిటి శ్రీనివాస్, జోగా వెంకటరావు, చేయూత సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి- కశింకోట : ఆరోగ్యంపై అవగాహన ఉండాలని కన్నూరుపాలెం ఆయుర్వేద వైద్యాధికారి కోనాడ లావణ్య అన్నారు. కన్నూరుపాలెం అంగన్వాడీ కేంద్రంలో ఆయుర్వేద వైద్యం, యోగాపై మంగళవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకుడు పి సన్యాసి నాయుడు, ఏఎస్ఎమ్ జి రజనికుమారి, అంగన్వాడీ కార్యకర్త దేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్యాసి అప్పారావు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పరవాడ : టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి, ఈ.బోనంగి మాజీ సర్పంచ్ అట్టా సన్యాసి అప్పారావు 54వ జన్మదిన వేడుకలు ఫార్మసిటీ కాలనీలోని తన నివాసంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దుర్గాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిమానులు శ్రేయోభిలాషులు మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సన్యాసి అప్పారావు మాట్లాడుతూ తనకు వెన్నంటి నిలిచిన ప్రజలకు, నాయకులకు ఎంతో రుణపడి ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా, నాయకులు గొర్లె కనకారావు, ఎదురి గౌరి నాయుడు, కసిపల్లి శ్రీనివాసరావు, దొప్పా వెంకటరావు మిత్రులు పాల్గొన్నారు.

సన్యాసి అప్పారావుకు కేక్ తినిపిస్తున్న టిడిపి నాయకులు

రియల్ దందా!

- యథేచ్ఛగా ప్రభుత్వ భూములు, ఆస్తుల దురాక్రమణ
- శ్మశానవాటిక, చెక్‌డ్యామ్‌లు సైతం కబ్జా చేసిన వైనం
- ఫిర్యాదులొచ్చినా పట్టించుకోని అధికారులు
- దురాక్రమణలపై ఆందోళన చెందుతున్న గిరిజనులు

ఆక్రమిత భూముల్లో వెలసిన ఆధ్యాత్మిక బోర్డులు

ప్రజాశక్తి-కొత్తకోట : రావికమతం మండలం తట్టబంద రెవెన్యూ పరిధి గిరిజన గ్రామం పొర్లుపాలెం సమీపంలో ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ భూఆక్రమణలకు పాల్పడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గిరిజన గ్రామానికి చెందిన శ్మశానవాటికతో పాటు డీ ఫారం భూములు, గిరిజనుల సాగు భూములకు చివరకు సాగు నీరు అందించే చెక్‌డామ్‌లను సైతం అక్రమనులకు పాల్పడుతోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో తట్టబంద శివారు పొర్లుపాలెం గిరిజన గ్రామ సమీపంలో స్థానిక రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 45-1,/45-2లో సుమారు 60 ఎకరాలకు ఒక రియల్ ఎస్టేట్ సంస్థ కొన్నాళ్ళ కిందట ప్లాట్‌లు వేసి విక్రయాలు చేసేందుకు ఎన్‌ఒసి ప్రభుత్వం నుంచి తొలిధపా పొందినట్టు స్థానికలు చెబుతున్నారు. అయితే ఈ భూములకు సమీపంలో కొండ గెడ్డలు, వాగులు, డీ ఫారం భూములతో పాటు సుమారు 36 ఎకరాల ప్రభుత్వం భూములు, కొండ గెడ్డలు, వాగులు, కొండ చెరువు ఉన్నాయి. ఎన్‌ఒసి పొందిన భూములతోపాటు వాటిని ఆనుకుని ఉన్న భూములను ఆక్రమించి, సుమారు 96 ఎకరాలలో వివిధ రకాల మొక్కలు నాటి సాగు చేస్తోంది. అంతే కాకుండా గ్రామానికి సంబంచిన సుమారు 30 సెంట్లు శ్మశానవాటిక భూమిని కూడా అక్రమించి కొబ్బరి, ఇతర చెట్లును నాటిందని పలువురు ఆరోపిస్తున్నారు. వీటితోపాటు గిరిజనల కోసం పాడేరు ఐటిడిఎ నిధులతో నిర్మించిన రెండు చెక్ డామ్‌లు కూడా అక్రమణల పాలయ్యాయి. శ్మశాన వాటికకు వేరేచోట భూమి కేటాయిస్తామని గిరిజనులను నమ్మించిన సంస్థ ప్రతినిధులు, ఏళ్ల గడుస్తున్నా నేటికీ పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు.

దీంతో శ్మశానవాటికి లేని పరిస్థితులో యంగలి ఈశ్వరరావుకు చెందిన జిరాయితీ భూమిలో దహన సంస్కారాలు చేయాల్సిన దుస్థితి దాపురించిందని స్థానికులు అంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు

కబ్జా చేసిన భూముల్లో నాటిన మొక్కలు

వినిపిస్తున్నాయి. గతంలో శ్మశానవాటిక సమస్య పరిష్కరించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టినా అధికారులు స్పందించలేదని స్థానిక గిరిజనులు యాదల ఎరుకులమ్మ, యంగళ కొండబాబు, కొండపల్లి నూకా లమ్మ లక్ష్మి, వమ్ము చిలుకమ్మ తదితరులు వాపోయారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు లేకపోయినా, ఎవరైనా చనిపోతే పూడ్చేందుకు స్థలంలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా కనీసం కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రామాలయం నిర్మాణం అంటూ ఆధ్యాత్మిక చింతన పేరుతో ప్రజలను నమ్మించి, వారి నుంచి తక్కువ ధరకే భూములు సేకరించారని, పచ్చదనం లాంటి ఆశలను కల్పించి భూములను కొనుగోలు చేయడంతోపాటు వాటిని ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను లాక్కొని, ప్లాట్లుగా బాహాటంగానే విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోకపోగా, దీనిపై ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చినా స్పందించకపోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు.దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి, ఆక్రమణల గుట్టురట్టు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తూన్నారు. దీనిపై సంబంధిత అధికారుల స్పందన, వివరణతోపాటు బాధ్యుల వివరణ కూడా తెలియాల్సి ఉంది.

గజ వాహనంపై వెంకన్న తీరువీధి

ప్రజాశక్తి -నక్కపల్లి : ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాస అధ్యయనోత్సవాలలో భాగంగా మంగళవారం గజవాహనంపై స్వామి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. చిన్న పల్లకిపై గోదాదేవి అమ్మవారు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మాడవీథులలో పలువురు భక్తులు స్వామిని దర్శించుకున్నారు. అంతకుముందు నిరాట్టోత్సవాలలో భాగంగా గోదాదేవి అమ్మవారికి పుష్ప తోటలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం గోపాల ఆచార్యులు, నండూరి రాజగోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చౌకబారు ఆరోపణలు చేస్తే ఊరుకోం

ప్రజాశక్తి మాకవరపాలెం: ఎంపిపి వంటి విశిష్ట పదవిలో ఉన్న సత్యనారాయణ చౌకబారు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని జెడ్ గంగవరం సర్పంచ్ దుంగల వెంకటరమణ, టిడిపి మండల అధ్యక్షుడు ఆర్‌వై పాత్రుడు హెచ్చరించారు. మంగళవారం తావరం గ్రామంలో ప్రభాకర్‌రాజు ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడుతూ, రాజకీయంగా ఎదిరించే దమ్ము లేక, వ్యక్తిగత ఆరోపణలు దిగటం వైసిపి నేతల దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ఎంపిటిసి ఎన్నికల్లో వైసిపి నేతల నుంచి డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే తాను సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని, లేకుంటే ఎంపిపి పదవి వదులుకోవడానికి సిద్ధమేనా అని సవాల్ విసిరారు. భీమబోయన పాలెం.. జెడ్ గంగవరం, శెట్టిపాలెం గ్రామాల్లో టిడిపి బలంగా ఉందని, దీన్ని ఓర్వలేక మైండ్ గేమ్‌తో ముడుపుల ఆరోపణలు చేస్తూ రాజకీయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో శెట్టిపాలెం. సర్పంచ్ అల్లు రామనాయుడు. దుంగలవానిపాలెం టిడిపి.గ్రామఅధ్యక్షుడు నారాయణరావు, జోగుపాత్రుడు. పాల్గొన్నారు.

త్వరితగతిన సంపద తయారీ కేంద్రం

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి -నక్కపల్లి : సంపద తయారీ కేంద్రం నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తిచేయాలని ఎంపిడిఒ సీతారామరాజు, ఇఒపిఆర్‌డి వెంకటనారాయణ సూచించారు. మంగళవారం నక్కపల్లిలో సంపద తయారీ కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని మౌలిక సదుపాయాలతో షెడ్డు నిర్మాణానికి సంబంధించి మిగిలిన పనులు వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌కు సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గడపగడపకూ ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

ప్రజాశక్తి-గొలుగొండ : అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మంగళవారం చీడిగుమ్మల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానికంగాఅల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం గ్రామంలో పర్యటించి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, మండలాధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, రామకృష్ణనాయుడు, సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి, ఎంపిటిసి లెక్కల అప్పలనాయుడు, ఏఎంసి చైర్మన్ సత్యనారాయణ, చీడిగుమ్మల నాయకులు సత్యనారాయణ, రామకృష్ణ, తహాశీల్దార్ ఆనందరావు, ఎంపిడిఒ డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

ప్రజాశక్తి -నర్సీపట్నం రూరల్ : సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సవాల మధ్య కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని సర్సీపట్నం రూరల్ సిఐ రమణయ్య సూచించారు. మంగళవారం విలేకర్లతో మాట్లడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుంని జూదం, పేకాట, కోడిపందాలు ఆడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ప్రయాణికుల సౌకర్యానికి ఆర్‌టిసి పెద్దపీట

పండగ రద్దీని తట్టుకునేలా అదనపు సర్వీసులు

ప్రత్యేక బస్సుల్లోనూ పాత ఛార్జీలే వసూలు

నర్సీపట్నం ఆర్‌టిసి డిఎం ధీరజ్

ఆర్‌టిసి డిఎం ధీరజ్

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్ : సంక్రాంతి పండుగ ప్రయాణికుల రద్దీని ఎదుర్కొనేందుకు ఆర్‌టిసి సర్వసన్నద్ధమైంది. ప్రయాణీకుల అవసరాలను తగ్గట్టుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పాత ఛార్జీలతోనే అదనపు ప్రత్యేక సర్వీసులను నడిపేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు డిపో మేనేజర్ ధీరజ్ వెల్లడించారు. పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల అవసరాన్ని ఆసరా చేసుకుని ప్రైవేటు ప్రొవైడర్లు దోపిడి చేయకుండా అసవరమైన సర్వీసులు నడుపుతున్నట్లు వెల్లడించారు .

నర్సీపట్నం డిపో నుంచిపెద్ద నగరాలైన విజయవాడకు 15, హైదరాబాద్‌కు 3 విశాఖపట్నానికి ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు చొప్పున నడపనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తుగా టికెట్ బుక్ చేసుకునే అవకాశం కల్పించడంతోపాటు రానుపోను ఒకేసారి టిక్కెట్ బుక్ చేస్తే పదిశాతం రాయితీని ప్రకటించినట్లు వెల్లడించారు. బుధవారం నుంచి విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉందని, దీనికి అనుగుణంగా నర్సీపట్నం నుంచి విశాకక ఎన్ని బస్సులు అవసరమైతే అన్నింటిని నడిపేందుకు సిద్ధంగా ఉన్నారు. పెద్ద పండుగకు సొంతూళ్ల వెళ్లి వచ్చేవారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు ఒకవైపు చేపడుతూనే, ఈ సందర్భంగా ఆర్‌టిసి ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు డిఎం ధీరజ్ వెల్లడించారు.

భవన నిర్మాణ కార్మికునికి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న తోటి కార్మికులు

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్: మండలంలోని గబ్బడ గ్రామంలో వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యుడు కొల్లు బాబులు ఇటీవల తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఎఐటియుసి సభ్యులు ఎల్‌వి. రమణ ఆధ్వర్యంలో కార్మికులకు రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులోని నిధులను ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లించడం వల్ల ఇపుడు కష్టాల్లో ఉన్న కార్మికులనుఆదుకోలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కష్టాల్లో ఉన్న కార్మికులను తోటి కార్మికులు ఆదుకునే పరిస్థితులను కల్పించిన ప్రభుత్వం వీటిని చూసి ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు.కార్యక్రమంలో అల్లు ఎరుకునాయుడు, రుత్తల ఎరుకునాయుడు, పారుపల్లి రామకష్ణ, ఆళ్ళ సత్తిబాబు, పిండి శ్రీను పాల్గొన్నారు.

దొంగతనాలపై అప్రమత్తత

ప్రజాశక్తి - ఆరిలోవ : సంక్రాంతి పండగ సమయంలో సొంత గ్రామాలకు వెళ్లే వారు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ద్వారక నేరవిభాగం సిఐ బి.రమణమూర్తి సూచించారు. మంగళవారం 10వ వార్డు ఆదర్శనగర్‌లో ఆరిలోవ క్రైమ్ ఎస్ఐ రుక్మానంగధరావుతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రమణమూర్తి మాట్లాడుతూ, ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు విలువైన వస్తువులను ఉంచరాదని, ఒక వేళ తప్పనిసరి పరిస్థితిలో ఉంచాల్సి వస్తే అన్ని వస్తువులను ఒకే చోట కాకుండా వివిధ ప్రదేశాలలో భద్రపరచాలని, విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లో భద్రపరుచుకోవాలని సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు, పొరుగింటివారికి సమాచారం ఇవ్వాలన్నారు.ఇంటికి అద్దెకు ఇచ్చే సమయంలో ఆధార్ కార్డు, తదితర వివరాలు తీసుకోవాలని చెప్పారు.

తగరపువలస : సంక్రాంతి పండగకు స్వగ్రామాలకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని భీమిలి నేర విభాగం ఎస్ఐ సూర్య ప్రకాష్ సూచించారు. పలు ప్రాంతాల్లో ఎస్ఐ, సిబ్బంది ఆటో ప్రచారాన్ని నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. విలువైన వస్తువులు ధరించి ఒంటరిగా వెళ్ళొద్దని మహిళలకు సూచించారు. అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నిరంకుశ జిఒ1 రద్దయ్యే వరకు పోరాటం

ఆందోళన చేస్తున్న సిపిఎం , ఇతర ప్రజాసంఘాల నేతలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : ప్రజల సమస్యలు చెప్పుకునే హక్కును కాలరాసే జిఒ 1ని అమలులోకి తేవడం ముఖ్యమంత్రి జగన్ నిరంకుశ ధోరణికి నిదర్శనమని సిపిఎం నాయకులు డి సత్తిబాబు మండిపడ్డారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. జిఒ- ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ బ్రిటీషర్లను తలదన్నేలా, 1861లోఅప్పటి బ్రిటీష్ పాలకులు తెచ్చిన జిఒను తలపించేలా జిఒ1ని తెచ్చివిపక్షాలు, ప్రజలు, ప్రజాసంఘాలను ఇబ్బందులు పాల్జేయాలని వైసిపి ప్రభుత్వం చూడడం దుర్మార్గమన్నారు. అప్పటి బ్రిటీషన్ల చట్టాలను జాతీయ లాకమిషన్ వ్యతిరేకించిందని, అలాంటి చట్టానే ఇపుడు జగన్ తీసుకొచ్చారన్నారు. జిఒ1ని తక్షణమే వెనక్కి తీసుకోకుంటే, ప్రజాస్వామ్య పార్టీలు ప్రజా సంఘాలు పౌర సంఘాలు కలిసి ప్రభుత్వంపై ఉద్యమిస్తాయని సత్తిబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో కష్ణ, నానాజీ, అప్పలనాయుడు , రవి శేఖర్ పాల్గొన్నారు

జిఒ 1ను రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి - పరవాడ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని కోరుతూ స్టీల్‌ప్లాంట్ లేబర్ గేట్ వద్ద స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కె.సత్యవతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన తెలియజేయకుండా ఉండడం కోసం బ్రిటిష్ కాలం నాటి ఎమర్జెన్సీ జీవోలు తీసుకొచ్చారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర చేసినప్పుడు అడ్డు రాని శాంతి భద్రత సమస్య ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. జీవో నెంబర్ 1 లాంటివి ఉంటే నాడు జగన్ పాదయాత్ర, ధర్నాలు చేసి ఉండేవారా? ఈ రోజు ముఖ్యమంత్రి అయ్యేవాడా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిట్టి, నర్సింగ్, నమ్మి దేవుడు, ముసలయ్య, వివి రమణ, ఎ.రమణ, ఎం.మాణిక్యం, కాసులు, రెడ్డి పాల్గొన్నారు.

పింఛనుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని పుత్తడిగైరంపేట గ్రామానికి చెందిన పత్తి మోదినాయుడు, పత్తి సత్తిబాబు, పుత్తడి పోతునాయుడులకు జనవరి 1వ తేదీన ఇవ్వాల్సిన పింఛను ఇవ్వలేదు. గత నెల 27వ తేదీన క్షేత్రస్థాయి విచారణను సంబంధిత అధికారులు నిర్వహించి ప్రతి నెలా పింఛన్ అందుకుంటారని తెలిపారు. కానీ జనవరి నెల ఒకటవ తేదీన ఈ ముగ్గురు లబ్ధిదారులకు పింఛన్లు అందించలేదు. వాలంటీర్లను పింఛన్ల కోసం లబ్ధిదారులు అడగ్గా మీకు పింఛను రాలేదని సమాధానం ఇచ్చారు. తమకు యధావిధిగా పింఛన్లు అందించాలని కోరుతూ అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

సిసి రోడ్డు ప్రారంభం

సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : 13వ వార్డు పెద్ద బొడ్డేపల్లి మునిసిపల్ కార్యాలయం వద్ద రూ.13.50లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ మంగలవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే మున్సిపాలిటీలో అనేక రోడ్లకు శంకుస్థాపన చేశామని,త్వరలో రోడ్లన్నీ పూర్తి చేస్తామన్నారు మున్సిపల్ చైర్‌పర్సన్ గుడిబండి ఆదిలక్ష్మి, వైస్‌చైర్మన్ తమరాన అప్పలనాయుడు, సుబ్బలక్ష్మి మున్సిపల్ కమిషనర్ కనకారావు కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా పాల్గొన్నారు

అంగన్‌వాడీల సమస్యలపై వినతి

వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి- మాకవరపాలెం : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. అంగన్వాడీలకు కనీస వేతనాల అమలు, పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐ, ఇతరత్రా సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, గన్నవరం సెక్టార్ నాయుకులు పద్మజ, నాతవరం సెక్టార్ నేత సత్యవతి, రాజేశ్వరి ఆశా, వసంత, వైడిపేట సెక్టార్ నాయకులు లక్ష్మి పాల్గొన్నారు.

నిధుల వినియోగంపై సమాచారమివ్వండి

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలోని ఎండపల్లి పంచాయతీకి వచ్చిన నిధులు వాటితో చేపట్టిన పనుల వ్యయ వివరాలను ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి సతీష్‌కు సమాచార హక్కు చట్టం కింద ఉప సర్పంచ్ గొర్లి నానిబాబు దరఖాస్తు చేసకున్నారు. ఎన్నికల తర్వాత పంచాయతీ పాలకమండలి అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీకి సమకూరిన ఆదాయం, ఆ నిధులతో గ్రామానికి వీధిలైట్లు, తాగునీరు, పారిశుధ్యం, ఇతరత్రా ఏయే పనులకు ఎంతెంత ఖర్చు చేశారో సమగ్ర ఖర్చుల వివరాలు, సాధారణ, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా పంచాయతీకి వచ్చిన ఆదాయం, సిబ్బంది జీతభత్యాలు, ఇతరాలకు చెల్లింపులపై పూర్తి వివరాలను ఇవ్వాలని ఆర్‌టిఐ చట్టం కింద కోరారు.

12న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-రోలుగుంట : ఈ నెల 12న మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె.ప్రభాకరరావు తెలిపారు. ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాస రావు అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు. జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరు కావాలన్నారు.

లీజుకు ఆర్‌టిసి స్థలం

27లోగా ఆన్‌లైన్‌లో టెండర్ల ఆహ్వానం
జిల్లా ప్రజారవాణాధికారి పద్మావతి

లీజుకు ఇవ్వనున్న ఆర్‌టిసి స్థలం ఏరియల్ వ్యూ

పద్మావతి, ప్రజా రవాణాధికారి

ప్రజాశక్తి -నర్సీపట్నం రూరల్ : నర్సీపట్నం ఆర్‌టిసి బస్‌స్టాండ్‌కు చెందిన 1.56 ఎకరాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం 15ఏళ్లపాటు లీజుకు ఇవ్వడానికి ఆన్‌లైన్ టెండర్లు స్వీకరిస్తున్నామని జిల్లా ప్రజారవాణాశాఖ అధికారి పద్మావతి వెల్లడించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, జి-ప్లస్1 స్థాయిలో భవనాలు నిర్మాణాలు చేపట్టవచ్చని, ఒకరు టెండర్లు పాడుకొని ఇతరులకు ఇచ్చుకోవచ్చునన్నారు. ప్లాంట్ అమౌంట్ రూ.48 లక్షలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆ మొత్తాన్ని తిరిగి టెండర్ దారులకు చెల్లించడం జరగదన్నారు. వేలంలో రూ.నాలుగు లక్షలుగా ప్రాదమిక ధర నిర్ణయించామన్నారు.ఎక్కువమొత్తానికి టెండర్ కోట్ చేసిన వారికి అప్పగిస్తామన్నారు. ఈ నెల 9వ తేదీన టెండర్ల ప్రక్రియ ప్రారంభమై, ఈనెల 27వతేదీ వరకు ఆన్‌లైన్‌లో టెండర్లు వెబ్‌సైట్ ఓపెన్ అవుతుందన్నారు. పూర్తి పరిశీలన తర్వాత టెండరు దరఖాస్తులను పరిగణిస్తామన్నారు. దీనిపై ఈనెల 13న అనకాపల్లి జిల్లా ప్రజారవాణా కార్యాలయంలో ఎగ్జికూటివ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఆసక్తి గల వారు ఈ సమావేశానికి హాజరు కావాలన్నారు. సమావేశంలో డిపో మేనేజర్ ధీరజ్ పాల్గొన్నారు.

మార్గశిర ఆదాయం రూ.4.5 కోట్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : బురుజుపేటలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నవంబర్ 24 నుంచి డిసెంబర్ 23 వరకు నెలరోజుల పాటు నిర్వహించిన మార్గశిర మహోత్సవాల సందర్భంగా దేవస్థానానికి రూ.4 కోట్లా 54 లక్షలా 36 వేలా 24 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శిరీష, ధర్మకర్తల మండల చైర్మన్ కొల్లి సింహాచలం తెలియజేశారు. అమ్మవారి ఉత్సవాలు విజయవంతమైన నేపథ్యంలో మంగళవారం దేవస్థానంలో మీడియాతో ఇష్టాగోష్టి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది 4 కోట్లా 22 లక్షలా 99 వేలా 677 రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు. మునుపటి ఏడాది కంటే రూ.31 లక్షలా 36 వేలా 347 అదనంగా వచ్చిందన్నారు. ప్రసాదం, అన్నదానం, దర్శనాలు, కేశఖండన, విరాళాలు, సేవలు, పూజల ద్వారా ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. మంగళవారం కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో స్వర్ణ పుష్పార్చన పూజ సందర్భంగా 108 స్వర్ణ పుష్పాలతో అమ్మవారికి అభిషేక సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఎఇఒ వెంపలి రాంబాబు, ఇఇసి హెచ్‌వి. రమణ, ఎఇ సూర్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

ఎస్‌సి కార్పొరేషన్‌పై నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి కార్పొరేషన్‌ను పూర్తిగా విస్మరించిందని, మూడేళ్లుగా ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఒక్క పథకాన్నీ అమలు చేయలేదని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జెవి.ప్రభాకర్ అన్నారు. దళితుల బతుకుదెరువు కోసం అమలు చేయాల్సిన ట్యాక్సీ, ఆటో కేటాయింపు స్కీంలను నిలిపివేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌సి కార్పొరేషన్‌పై నిర్లక్ష్యం తగదంటూ మంగళవారం ఎల్ఐసి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి కార్పొరేషన్ నిధులను నవరత్నాలకు దారి మళ్లించడం ఆపాలన్నారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు బొడ్డు కల్యాణరావు, డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, కార్యదర్శి జి.రాంబాబు పాల్గొన్నారు.

విద్యాలయాల్లో సంక్రాంతి సందడి

విశాఖ జిల్లాలోని పలు విద్యా సంస్థల్లో మంగళ వారం సంక్రాంతి సందడి నెలకొంది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పండగ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

నవోదయ జూనియర్ కాలేజీలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

సీతమ్మధార : శ్రీ నవోదయ జూనియర్ కళాశాల గురుద్వార్ బ్రాంచిలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ భీశెట్టి రాము మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిఎం పాలెం : బక్కన్నపాలెంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రిన్సిపల్ సందీప్ వివరించారు. తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులు వస్త్రధారణలతో అలరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. శ్రీచైతన్య ఉత్తరాంధ్ర ఎజిఎం సురేష్, పాఠశాల రీజినల్ ఇన్‌ఛార్జి అహమ్మద్ అలీ విద్యార్థులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ రీజినల్ కో-ఆర్డినేటర్ శైలజ, వైస్ ప్రిన్సిపల్ ఉమామహేశ్వరరావు, ప్రైమరీ ఇన్చార్జ్ దుర్గ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ దీప్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెందుర్తి : 94వ వార్డు పరిధి రవినగర్ భాష్యం పాఠశాలలో సంక్రాంతి వేడుకలను నిర్వహించారు.

సంప్రదాయ దుస్తుల్లో శ్రీకృష్ణ విద్యా మందిర్ విద్యార్థులు

విద్యార్థులు హరిదాసు వేషధారణ, బొమ్మల కొలువులు అందర్నీ ఆకట్టుకున్నాయి. భోగిమంట వేశారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ విశిష్టతను హెచ్‌ఎం అరుణ్‌కుమార్ వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్వీ రాఘవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : ద్వారకా నగర్‌లోగల శ్రీకృష్ణ విద్యా మందిర్‌లో విద్యార్థులు సంక్రాంతి సందడి చేశారు. సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్నారు. గాలిపటాలు ఎగరవేసి ఉత్సాహంగా గడిపారు. గొబ్బెమ్మల ముగ్గులు, హరిదాసుల సందడితో పాఠశాల ప్రాంగణమంతా జోష్ నిండింది. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'ఉక్కు' పరిరక్షణకు
ఎంతటి పోరాటానికైనా సిద్ధం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి తాము ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని సిఐటియు పెందుర్తి జోన్ కార్యదర్శి జి.శంకరరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ప్రజా సంఘాల జెఎసి చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 649వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవడం కోసం ఎంతటికైనా తెగిస్తామన్నారు. ఉక్కు త్యాగాలను కేంద్రంలోని బిజెపి పాలకులు గుర్తించాలన్నారు. దీక్షల్లో పాల్గొన్న వారిలో సంఘం పెందుర్తి జోన్ అధ్యక్షులు ఎస్.శంకరరావు, జి.ఆంజనేయులు, ఆర్.మాధవరావు, కె.మహాలక్ష్మి నాయుడు, పి.అప్పారావు, బి.పవిత్ర పాల్గొన్నారు.